



# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శనివారం | 27 డిసెంబరు, 2025 | పేజీలు :08


# శతాబ్ది కాలంగా ప్రజాపక్ష పోరాటాలే సిపిఐ బలం

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్



**ప్రజాపక్షం/రామకృష్ణపూర్:** శతాబ్ది కాలంగా చేస్తున్న ప్రజాపక్ష పోరాటాలే భారత కమ్యూనిస్టు పార్టీకి (సిపిఐ) బలమని రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ అన్నారు. సిపిఐ వందేళ్ళ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రామకృష్ణపూర్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మిట్టపల్లి శ్రీనివాస్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలవేన శంకర్ మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో ఆవిర్భవించిన సిపిఐ నేటి వరకు కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతర పోరాటాలు సాగిస్తోందన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి అనేక మంది కమ్యూనిస్టులు వీరమరణం పొందారని గుర్తుచేశారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి పదివేల గ్రామాలను విముక్తి చేశారని, పది లక్షల ఎకరాల భూమిని నిరుపేదలకు పంపిణీ చేయడం చారిత్రక ఘట్టమని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలోనూ పార్టీ కీలక పాత్ర పోషించి రాష్ట్ర సాధనకు కృషి చేసిందన్నారు. వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జనవరి 18న ఖమ్మంలో నిర్వహించే శతజయంతి ముగింపు ఉత్సవాల భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు లింగయ్య, గోపి, వనం సత్యనారాయణ, నక్క వెంకటస్వామి, మిట్టపల్లి పౌలు, రాజేశం, దేవానంద్, రాములు, సాంబయ్య, కొమురయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేస్తున్నాం



### రూ.1.98 కోట్లతో తారు రోడ్డులకు శంకుస్థాపనలు

### చింతకుంట విజయరమణ రావు

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** కొదురుపాక నారాయణపూర్ గ్రామ ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి రోడ్డు నిర్మాణాన్ని చేపట్టి చూపిస్తున్నామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్, కొదురుపాక గ్రామాల మధ్యలో ఉన్న సమ్మక్క సారలమ్మ గద్దెల వరకు 99 లక్షల రూపాయలతో పెద్దపల్లి మండలం తుర్కలమద్దికుంట గ్రామంలోని హనుమాన్ విగ్రహం నుండి సమ్మక్క సారలమ్మ గద్దెల వరకు నూతనంగా నిర్మాణం చేపట్టనున్న బిటి రోడ్డుకు 99 లక్షల రూపాయల నిధులతో స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలతో సమ్మక్క సారలమ్మ దేవాలయాలకు వెళ్ళే రోడ్లను నిర్మించడం జరుగుతుంది అన్నారు. 1.98 కోట్ల రూపాయల నిధులతో రెండు గ్రామంలో నూతన బిటి రోడ్లకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజా పాలనలో అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో అభివృద్ధికి నిధులు కేటాయించి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. రైతులకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పిస్తున్నామని నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలకు అలాగే టెలెండు ప్రాంతమైన కాల్వ శ్రీరాంపూర్ వరకు కాలువ నీరు రైతులకు ఇబ్బంది లేకుండా అందిస్తున్నామని రైతులు పండించిన పంట అనంతరం కొయ్య కాలును కాల్చ వద్దని తద్వారా భూమిలో ఉన్న సారవంతం కోల్పోతా మని తెలిపారు. త్వరలోనే నియోజకవర్గ వ్యాప్తంగా రైతులతో శాస్త్రజ్ఞులతో పంటల మార్పిడిపై అవగాహన సదస్సు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినిపాల ప్రకాష్ రావు, ఇరు గ్రామాల సర్పంచులు సతీష్, ఉత్తమ కుమారి, ఉపసర్పంచ్లు, వార్డు సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,పలు గ్రామాల ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ శతజయంతి ఉత్సవం

**ప్రజాపక్షం/ముస్తాబాద్:** ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామ ములో సిపిఐ శతజయంతి ఉత్సవాల సందర్భంగా సిపిఐ సీనియర్ నాయకులు మిద్దె నరసన్న జెండాను ఎగరవేయగా సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి గుంటి వేణు హాజరై ఈ సందర్భంగా మాట్లాడారు ఈ శత జయంతి ఉత్సవాలు జనవరి 18 వరకు గ్రామ పట్టణ మండలాలలో జరుపుకొని జనవరి 18న ఖమ్మంలో ఐదు లక్షల మందితో ఈ బహిరంగ సభతో ముగుస్తుంది. దేశవ్యాప్తంగా విప్లవ ప్రజానీకం హాజరై ఆ సభను విజయవంతం చేస్తారు ఈ సభలకు 20 దేశాల నుంచి కమ్యూనిస్టు పార్టీ నాయకులు హాజరై భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం కోసం బలమైన ఉద్యమాల నిర్మాణం కోసం భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ బలోపేతం పైన మాట్లాడతారు 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్లోని ఖాన్ పూర్ లో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడినది 100 సంవత్సరాలు అయిన సందర్భంగా కమ్యూనిస్టు పార్టీ దేశ స్వతంత్రం కోసం పోరాడింది అనేకమంది అమరుల తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని నడిపింది తేబాగా వర్లి బెంగాల్ అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించింది 25 లో జరిగిన ఎన్నికల్లో 64 మంది పార్లమెంటు సభ్యలను కమ్యూనిస్టు పార్టీ పార్లమెంట్కు పంపింది తెలంగాణ సాయుధ రైతంగ పోరాటంలో 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు వచ్చింది 3000 గ్రామాలు విముక్తి చేయబడ్డాయి 4,500 మంది కమ్యూనిస్టు యుద్ధ గేరిల్లాలు నైజాం పోలీసుల సే హత్య చేయబడ్డారు. రాటాల చరిత్ర సమాజ మార్పు కోసం ఉద్యమించే ఉద్యమాలకు సిపిఐ మార్గదర్శకంగా నిలిచింది బ్రిటీ సామ్రాజ్యవాదుల వలస పాలనపై కన్న చేస్తూ దోపిడి రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఎర్రజెండాను సమన్నతంగా ఎగరేస్తూ ఆవిర్భవించిన పార్టీ సిపిఐ కానీ నేడు కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం రాచరికపు విధానాలను అవలంబిస్తుంది. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా నాయకుడు అన్న రంగం బాలయ్య శంకర్ ఆనందు రాజేందర్ బాలమల్లు లక్ష్మ ణ్ చంద్రం రమేష్ రాజేందర్ రాజు కమలాకర్ వెంకట్ స్వామి రవి పాల్గొన్నారు.



# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**ప్రజాపక్షం/చిగురుమామిడి:** మండల కేంద్రానికి చెందిన ఇందుర్తి గ్రామ శివారులో అక్రమంగా డబ్బులతో పేకాట ఆడుతున్న ఏడుగురిని పోలీసులు శుక్రవారం సాయంత్రం పట్టుకున్నారు. ఈ ఘటన డిసెంబర్ 26న సాయంత్రం 3.30 గంటల ప్రాంతంలో చోటు చేసుకుంది. విశ్వసనీయ సమాచారం మేరకు చిగురుమామిడి ఎస్ఐ తన సిబ్బందితో కలిసి గ్రామ పంచాయతీ సమీపంలోని ప్రాంతంలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పేకాట ఆడుతున్న పల్లెర్ల రమేష్, మారెళ్ల చంద్రయ్య, భీమనాథుని శ్రీనివాస్, బుర్ర రవీందర్, తీగల శ్రీనివాస్, మహమ్మద్ సాదిక్, నరుగుల కొమురయ్యలను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి మొత్తం రూ.4240 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అక్రమ జూదం సామాజిక శాంతి భద్రతలకు భంగం కలిగిస్తోందని పేర్కొన్న పోలీసులు ఇలాంటి కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఘటనపై తెలంగాణ గేమింగ్ చట్టం సెక్షన్ 9(1) ప్రకారం క్రైం నెంబర్ 265/2025గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## మృతిచెందిన కళాకారుని కుటుంబానికి సాయం



**ప్రజాపక్షం/చొప్పదండి:** మండలంలోని కాట్నపల్లి గ్రామానికి చెందిన చిందు కళాకారుడు గజ్జెల నగదరయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. ఈ మేరకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాలతో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. భవిష్యత్తులోనూ వారి కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గాజంగి రాములు, కట్టెకోల శ్రీనివాస్, గుర్రం వేణు, చీకటి స్వామి గౌడ్, గజ్జెల లక్ష్మి నర్సయ్య, గజ్జెల మురళి, గజ్జెల శ్రీనివాస్ తదితరులున్నారు.

## ఘనంగా నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/కరీంనగర్:** ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు నగరంలోని సుడా చైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, వేం నరేందర్ రెడ్డి ప్రజా జీవితంలో సామ్యుడిగా అందరికి అందుబాటులో ఉంటూ రాష్ట్ర ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్నారని వారు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కుర్ర పోచయ్య, అనంపల్లి వాసు, శభానా మహమ్మద్, శ్రీధర్ రెడ్డి, తోట అంజయ్య,ముల్కల కవిత,అట్టిపు వేణు, అష్రఫ్, మహమ్మద్ భారీ, బషీర్, మసూద్, మాసూమ్ ఖాన్, జిలకర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ పోనిశెట్టి మహేష్ సన్మానం

**ప్రజాపక్షం/జగిత్యాలరూరల్ :** జాబితాపూర్ గ్రామ మున్నూరు కాపు సంఘంలో గురువారం మున్నూరు కాపు సంఘానికి చెందిన పోనిశెట్టి మహేష్ జాబితాపూర్ గ్రామ సర్పంచ్ గా, ఉప సర్పంచ్ మారిశెట్టి లక్ష్మణ్, వార్డు సభ్యులుగా జోగం రవీందర్, శెట్టి లక్ష్మి రవీందర్, మారిశెట్టి సంధ్య రాజు, బందారి సంజీవ్ గెలిచిన సందర్భంగా జాబితాపూర్ 3 మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు అరిగెల శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు అరిగెల విజయ్, చిత్తారి శంకర్, మారిషట్టి సతీష్, సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సమాజానికి మల్లేశం సేవలు మరువలేనివి



**ప్రజాపక్షం/కరీంనగర్:** పద్మశాలి సంక్షేమ ట్రస్ట్ జిల్లా అధ్యక్షుడు స్వర్గం మల్లేశం పద్మశాలీల సమాజానికి స్ఫూర్తిదాయకమని తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర రాజకీయ విభాగం అధ్యక్షులు వాసాల రమేష్, తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మెతుకు సత్యం అన్నారు. కరీంనగర్ లోని పద్మశాలి సంక్షేమ ట్రస్ట్ కళ్యాణమండపంలో స్వర్గం మల్లేశం జన్మదినం పురస్కరించుకొని ప్రముఖ రచయిత తడక యాదగిరి మల్లేశం జీవిత చరిత్ర పుస్తకావిష్కరణ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద కుటుంబంలో జన్మించిన మల్లేశం చిన్నతనంలోనే తల్లి దండ్రులను కోల్పోయి, అమ్మమ్మ ఇంట్లో పట్టుదలతో చదివి ఉపాధ్యాయుడుగా కొనసాగాడని అన్నారు. అనతి కాలంలోనే వ్యాపార రంగంలో రాణించి అంచలంచెలుగా ఎదిగి పద్మశాలి సంఘ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. 1984 లో జిల్లాలో పద్మశాలి యువజన సంఘం స్థాపించడంలో కీలక పాత్ర పోషించాలని కొనియాడారు. 40 సంవత్సరాల నుండి పద్మశాలి సంక్షేమ ట్రస్టుకు వివిధ పదవులను అధిరోహించి అధ్యక్షుడిగా విశేష సేవలు అందిస్తున్నారని అన్నారు. పద్మశాలి నిరుపేద విద్యార్థులను హాస్టల్లో చదివిస్తూ ప్రోత్సహిస్తూ సహాయ సహకారాలు అందించి ఎందరినో ఉన్నతంగా రాణించేందుకు దోహదపడినారన్నారు. వీరి సేవలు అన్ని రంగాల్లో వినియోగించుకోవాలని వారు అభిప్రాయపడ్డారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం నేతలు దూడం లక్ష్మీరాజం, ఎలగందుల సత్యనారాయణ, పెంటి లక్ష్మీనారాయణ, చేరాల మల్లికార్జున దేవ్, పోలు సత్యనారాయణ, మామిడాల సురేందర్, స్వర్గం రాజేశం, దూడం శ్రీనివాస్, మార్త ప్రకాష్, వోద్నాల రవీందర్, బొద్దుల లక్ష్మయ్య మల్లికార్జున్, గుండేటి రమేష్, మార్త శ్రీధర్, బొద్దుల ప్రశాంత్ కుమార్, ఉమ్మడి జిల్లాకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/చిగురుమామిడి:** భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చిగురుమామిడి మండల కేంద్రంలోని అమర జీవి కామ్రేడ్ ముసుగు రాజిరెడ్డి స్మారక భవనంలో ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధులుగా సిపిఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి శుక్రవారం సిపిఐ జెండాను ఎగురవేసి మాట్లాడారు. వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా పేద ప్రజలకు వెన్నుదన్నుగా నిలిచి వేలాది ఎకరాల భూములను పంచిన ఘనత సిపిఐదే నన్నారు. ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న ప్రభుత్వాలను సైతం మెడలు వంచి పనులు చేయించిన ఏకైక పార్టీ సిపిఐ అన్నారు. కరెంటు, పెరిగిన నిత్యావసరాల ధరలకు, పెట్రోల్ ధరలకు, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలకై పోరాటాలు చేసి రైతులు, ప్రజలకు న్యాయం చేసిన పార్టీ సిపిఐ అన్నారు. కార్యక్రమంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి అల్లు జంపయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు చేరాల సత్యనారాయణ, ముద్రకోల రాజయ్య, వార్డు సభ్యులు రాకం అంజవ్వ, దున్నపోతుల సౌందర్య, సిపిఐ చిగురుమామిడి గ్రామశాఖ సహాయ కార్యదర్శి అనువోజు జనార్ధన్, కయ్యం వీరన్న, రాకం శ్యామ్, బొలుమల్ల రాజమౌళి తదితరులున్నారు.

## వివిధ పార్టీల నేతలను కలిస్తే వక్రీకరించడం తగదు



**ప్రజాపక్షం/చిగురుమామిడి:** గ్రామ ప్రజల శ్రేయస్సు కోరుతూ వివిధ పార్టీల నాయకులను కలవడం అనేది సాంప్రదాయంగా కొనసాగుతున్న అంశమే తప్ప దానిని వక్రీకరించడం సరికాదని చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామ సర్పంచ్ కొంకట మౌనిక పేర్కొన్నారు. పార్టీలకతీతంగా గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూనే ఉంటానని ఆమె స్పష్టం చేశారు. తనపై తప్పుడు ప్రచారం చేయడం ద్వారా ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాన్ని మానుకోవాలని కోరారు. అన్ని స్థాయిల్లో గ్రామ అభివృద్ధి కోసం సమన్వయంతో పనిచేయాలన్న ఉద్దేశ్యంతోనే ముందుకు సాగుతున్నానని తెలిపారు. కాగా ఇటీవల బొమ్మనపల్లి గ్రామానికి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కొంకట మౌనికపై జరిగిన ప్రచారం వాస్తవాలకు దూరంగా ఉన్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజాసేవ లక్ష్యంగా తీసుకున్న ఆమె చర్యలను రాజకీయ రంగు పులుముతూ అనవసర చర్చలకు దారి తీసేలా ప్రచారం చేయడం తగదని గ్రామస్తులు, రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో సర్పంచ్‌గా గెలుపొందిన మౌనిక ఇటీవల మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలవడం సాధారణ రాజకీయ సంస్కృతిలో భాగమేనని స్థానికులు చెబుతున్నారు. అదే విధంగా సాయంత్రం కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను మర్యాదపూర్వకంగా తన భర్త చక్రధర్ రాజుతో కలవడం జరిగిందన్నారు. మర్యాదపూర్వక భేటీయే తప్ప మరోకటిగా భావించకుండా ఆమె పనితీరును ఆధారంగా అంచనా వేయాలని పలువురు సూచిస్తున్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలి

**ప్రజాపక్షం/శంకరపట్నం:** గ్రామపంచాయతీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని కేశవపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డి అన్నారు.శుక్రవారం శంకరపట్నం మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు,ఉప సర్పంచులతో సమావేశం నిర్వహించారు.శాంతి భద్రత పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని సూచించారు.డ్రగ్స్ నిర్మూలన నేర నివారణలో గ్రామస్థాయి సమాచారాన్ని వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు.గ్రామాల్లో భద్రత కోసం ముఖ్య ప్రదేశాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం అత్యంత అవసరమని తెలిపారు.నూతన సర్పంచులకు,ఉప సర్పంచులు శుభాకాంక్షలు తెలిపారు.

## మొరం టిప్పర్లు పట్టివేత

**ప్రజాపక్షం/శంకరపట్నం:** అనుమతి లేకుండా అక్రమంగా మొరం తరలిస్తున్న టిప్పరులను కేశవపట్నం పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు.ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు పోలె సంపత్,శనిగరం ప్రశాంత్ కరీంనగర్,అల్లం రాజేష్ హుజురాబాద్ అను వ్యక్తులు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా టిప్పర్ల ద్వారా మొరం రవాణా చేస్తుండగా మొలంగూర్ శివారులో పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సాయిబాబా మందిరంలో వైభవంగా అయ్యప్ప పడిపూజ

**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి పట్టణంలోని సాయిబాబా మందిరంలో గుర్రం వంశీధర్‌రెడ్డి గీత, దీపుధర్‌రెడ్డి సునీత దంపతులు ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజా కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. గురుస్వామి గొల్లపెల్లి శ్రవణ్ కుమార్, ఆలయ పూజారి శ్యాంకుమార్‌లు సమక్షంలో పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు ఇప్పనపల్లి సాంబయ్య, గుర్రం నీరజ, దండెలింగన్న, దూస రాములు గురుస్వామి శ్రవణ్‌ను ఘనంగా సన్మానించారు. ఆలయ ట్రస్టు కమిటీ సభ్యులు దంపతులు దండె లింగన్న లావణ్య, దూసరాము లావణ్య, కటకం మహేష్ రమాదేవి, దూస లక్ష్మి నర్సయ్య శారద, కొత్తపెల్లి లక్ష్మణ్ విజయలక్ష్మి, కొల్లూరి ఆనందం, తాటిపెల్లి అంజయ్య, సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి, అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై పడిపూజ కార్యక్రమాన్ని తిలకించారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టు సభ్యులు ఇప్పనపల్లి సాంబయ్య, గుర్రం నీరజారెడ్డి, మంచికట్ల విఠల్, నలుమాచు రామకృష్ణ, గుర్రం రవీందర్‌రెడ్డి, తొడుపునూరి లక్ష్మయ్య, బ్రాహ్మణపెల్లి నాగరాజు, తాటికొండ మారుతి తదితరులున్నారు.

## తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాల్గవ రాష్ట్ర మహాసభలు

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాల్గవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి, తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్యలు పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున పెద్దపల్లి అమరవీరుల స్థూపం వద్ద, కాచాపూర్ గ్రామంలో కరపత్రం ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూప్రజాస్వామిక తెలంగాణకై ఏర్పాటైన తెలంగాణ ప్రజా ఫ్రంట్ 2010 నుండి ఇప్పటివరకు ఎన్నో ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించింది. భూమిలేని నిరుపేదలకు భూ పంపకం, పోడు భూములు, అందరికీ ఉచిత విద్య,ఉచిత వైద్యం వనరుల విధ్వంసం గురించి ఓపెన్ కాస్టకు వ్యతిరేకంగా, నిర్వాసితుల సమస్యలపై మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు నిర్మించిన చరిత్ర తెలంగాణ ప్రజా ఫ్రంట్ కు ఉందన్నారు.ఈ క్రమంలోనే భువనగిరి డిక్లరేషన్,సూర్యాపేట డిక్లరేషన్, వరంగల్ డిక్లరేషన్ తో సమాజంలో పెద్ద కదలికలను తీసుకొచ్చాయన్నారు. ఈ సభకు అధ్యక్షులుగా రాచమోని నాగభూషణం ప్రధాన వక్తలుగా విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి, , పౌర హక్కుల నేత ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ప్రొఫెసర్ ఖాసీం,పాశం యాదగిరి,లక్ష్మయ్య, మెంతేన సంజీవ రావు మాట్లాడుతారని ఈ సభల ద్వారా మరొసారి తెలంగాణ ప్రజలకు ప్రజాస్వామ్య తెలంగాణ లక్ష్యాన్ని గుర్తు చేయదలచామని అన్నారు. ఈ కార్యక్రమం లో పులిపాక రవీందర్,గాండ్ల మల్లేశం, కె.రాజు, బి. సుధాకర్, ముడిముడుగుల మల్లన్న, ఎరుకల రాజన్న, బాలసాని రాజయ్య , రాజగోపాల్, పార్వతి, సతీష్, నరేష్ పాల్గొన్నారు.

# ఆత్మరక్షణకు కరాటే ఎంతో ఉపయోగకరం

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** ఆత్మరక్షణకు కరాటే ఎంతో ఉపయోగకరమని సర్పంచ్ బద్దం గోపి అన్నారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శుక్రవారం జె.కె.ఏ ఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్ జగిత్యాల జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్ మాస్టర్ అధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లకు సీనియర్ కరాటే మాస్టర్ ప్రవీణ్ కుమార్, నవీన్ మాస్టర్ చేతుల మీదుగా కరాటే విద్యార్థుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. అనంతరం కరాటేను ఉద్దేశించి సర్పంచ్ మాట్లడుతూ కరాటే మాస్టర్లకు కరాటే పరికరాల కొరకు ప్రభుత్వము నుండి ఆర్థిక సహాయం అందే విధంగా చూస్తామని సర్పంచ్ అన్నారు. అనంతరం కరాటే మాస్టర్ లను సర్పంచ్, ఉప సర్పంచ్ తదితరులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు కల్లెడ రాజశేఖర్, జెడి సుమన్, మాజి కోఆప్షన్ మెంబర్ ఏలేటి చిన్నారెడ్డి,రాజశేఖర్, కరాటే శిక్షకులు విశ్వతేజ, రవి, రాజేష్, శ్రీనివాస్, బొల్లం మహేష్, స్నేహ బృందం, కరాటే విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపసర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడిగా అజ్మీర రాంరెడ్డి



**ప్రజాపక్షం/వీర్నపల్లి:** ఉపసర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడిగా అజ్మీర రాంరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలోని 13 గ్రామాల ఉప సర్పంచులు గురువారం సమావేశం ఏర్పాటు చేసుకొని కార్యవర్గాన్ని ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా మడుపు తిరుపతిరెడ్డి, ఉపాధ్యాక్షులుగా న్యాత మోహన్, మూడవత ప్రకాష్, జక్కుల కుమార్, అధికార ప్రతినిధిగా భూక్య మహేందర్, ప్రధాన కార్యదిర్శిగా అబ్బనవేని లావణ్య, కోశాధికారిగా బానోతు దేవేందర్, ప్రచార కార్యదర్శిగా భూక్య గణేష్, కార్యదర్శులుగా గూగులోతు దేవ్, కెలోతు తిరుపతి, లక్కాకుల తిరుపతి, ప్రధాన సలహాదారుగా గూగులోత్ హరిదాసులను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ సభ్యులకు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గుజ్జుల రాజిరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

## శబరిమల బయలుదేరిన అయ్యప్ప స్వాములు

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కేశపూర్ గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాములు 41 రోజు దీక్ష అనంతరం శుక్రవారం వినోద్ గురుస్వామి అయ్యప్ప స్వాములకు ఇరుముడి కట్టారు. అనంతరం అయ్యప్ప స్వాములు సతీష్ గురు స్వామి రామరాజు గురుస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనంలో శబరిమలకు బయలుదేరారు. శబరిమల బయలుదేరిన వారిలో మల్లేష్ గురుస్వామి, భాజనోళ్ళ శ్రీధర్ స్వామి, అనంత స్వామి, నరసయ్య స్వామి రామస్వామి సత్యం స్వామి, కళ్యాణ్, నాగార్జున, రవికాంత్, వెంకటస్వామి, అన్నం చిన్ని, గొల్ల మల్లయ్య స్వామి తదితరులున్నారు.

## సర్పంచ్‌గా ఎన్నికైన గంగన్నను సత్కరించిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/జగిత్యాలరూరల్ :** జగిత్యాల రూరల్ మండలం సోమన్ పల్లి నూతన సర్పంచ్ గా ఎన్నికైన చెవుల గంగన్న గురువారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలువగా గంగన్నను శాలువాతో సత్కరించి జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గంగన్న కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మహేశ్వరరావు, ముస్కు నారాయణ రెడ్డి, గడ్డం నారాయణరెడ్డి, మల్లారెడ్డి, కట్ట రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## 252 జిఓను సవరించే వరకు పోరాటం ఆగదు



**ప్రజాపక్షం/వేములవాడ టౌన్ :** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టి యు డబ్ల్యూ జే హెచ్ 143 రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తలపెట్టిన ఈనెల 27న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టి యు డబ్ల్యూ జే రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా పిలుపునిచ్చారు. వేములవాడ పట్టణంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం విడుదల చేసిన నూతన జీవో 252 వర్కింగ్ జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా ఉందని మండిపడ్డారు. నూతన జీవో ప్రకారం డెస్క్ జర్నలిస్టులు, కేబుల్ జర్నలిస్టులకు తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల హక్కులను, సంక్షేమాన్ని కాలరాసే విధంగా ప్రభుత్వం అనుసరించినట్లయితే సహించేది లేదని ధ్వజమెత్తారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులను గత ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో విస్మరించారన్నారు. మెజారిటీ జర్నలిస్టుల సహకారంతో అధికారంలోకి వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం అంతకంటే దారుణంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. నూతనంగా విడుదల చేసిన జీవో నెంబర్ 252 ను వెంటనే సవరించని యెడల రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ నేతృత్వంలో ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృత పరుస్తామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు రేగుల రాంప్రసాద్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీ, వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిపాక నరసయ్య, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు సయ్యద్ అలీ, అబ్దుల్ జబ్బర్, దేబ్బేటి ప్రవీణ్, చేకూర్తి నవీన్ లు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కృషి



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన సర్పంచులు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు అందరు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ముదిరాజ్ మండల అధ్యక్షులు పెరుమాండ్ల అంజయ్య కోరారు. మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘ భవనంలో ఎన్నికైన వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా మాజీ అధ్యక్షులు రణవేణి లక్ష్మణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్‌ల ఆత్మగౌరవం కాపాడే విధంగా ఎక్కువ స్థానాలు కైవసం చేసుకున్నందుకు చాలా గౌరవప్రదంగా ఉందన్నారు. ఇదేవిధంగా ముదిరాజుల జాతి అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ఎన్నికైన వారిలో సర్పంచ్‌లుగా అగ్రహారం మామిండ్ల కిషన్, పోతిరెడ్డిపల్లి చెన్నమనేని మౌనిక, ఉప సర్పంచ్‌లుగా పోతిరెడ్డిపల్లి జెల్ల ప్రశాంత్, తిమ్మాపూర్ జెజ్జరి దేవేందర్, గుండారం జెట్టి కిషన్‌లతో పాటు ఆయా గ్రామాల్లో ఎన్నికైన వార్డు సభ్యులు ఉన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం గౌరవ అధ్యక్షులు జెల్ల సత్తయ్య, మాజీ అధ్యక్షులు దండు శ్రీనివాస్, ఉపాధ్యాక్షులు పర్శ సత్తయ్య, పిట్ల మోహన్, కోశాధికారి బాలనర్సు, బోయిన మహాదేవ్ తో పాటుఅన్ని గ్రామాల అధ్యక్షులు, ఉపాధ్యాక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు పాల్గొన్నారు.

## సేవా గుణం కలవారిని ప్రజలు ఎఇప్పుడు ఆదరిస్తూనే ఉంటారు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** సమాజం పట్ల సేవ చేయాలనే గుణం కలవారిని ప్రజలకు ఆదరిస్తూనే ఉంటారని పలువురు లైన్స్ క్లబ్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఇటీవల నిర్వహించిన ఎన్నికలలో సుల్తాన్ బాద్ మండలంలోని నరసయ్య పల్లి గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన సుల్తానాబాద్ మండల లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ జూపల్లి తిరుమల రావు,ఐతరాజ్ పల్లి గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన లైన్స్ క్లబ్ పూర్వపు అధ్యక్షుడు దికొండ భూమేష్ కుమార్ లను లైన్స్‌లో ప్రతినిధులు ఘనంగా శాలువలతో సత్కరించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా విశిష్ట సేవలు అందించి ప్రజల ఆదరభిమానాలను చురగొని నేడు సర్పంచులుగా బాధ్యతలు స్వీకరించి ప్రజాసేవలను కొనసాగిస్తున్న జూపల్లి తిరుమల్ రావు, దీకొండ భూమేష్ కుమార్ లు ఇతర లైన్స్ క్లబ్ ప్రతినిధులకు ఆదర్శమని అన్నారు. నిరంతరం ప్రజలకు సేవ చేసే వ్యక్తులను ప్రజలు ఎప్పుడూ ఆదరిస్తూనే ఉంటారని లైన్స్ క్లబ్ ప్రతినిధులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిస్టిక్ కన్వీనర్ లయన్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, రీజియన్ చైర్పర్సన్ లయన్ రేకులపల్లి శశాంక, డిస్టిక్ మైక్రో మెంబర్ బెల్లంకొండ జయపాల్ రెడ్డి, జోన్ చైర్ పర్సన్ లయన్ సాధుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ శతజయంతి ఉత్సవాలు



**ప్రజాపక్షం/శంకరపట్నం:** మండల కేంద్రంలో స్థానిక సిపిఐ కార్యాలయం ఆవరణంలో శుక్రవారం సిపిఐ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలసి జెండా ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ డిసెంబర్ 1925,26వ తేదిన ఉత్తర ప్రదేశ్ లోని కాన్పూర్ లో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆవిర్భవించిందన్నారు.దేశానికి స్వాతంత్రం సిద్ధించడమే లక్ష్యంగా తెలంగాణ విముక్తి కోసం సాయుధ పోరాటానికి పెట్టుబడిదారి వర్గదోపిడికి శ్రమ దోపిడికి వ్యతిరేకంగా ఉద్యమించిన పార్టీ అని ఈ పార్టీకి నేటితో వందేళ్లు నిండుతూన్నాయన్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో భారత కమ్యూనిస్టు పార్టీ మొట్టమొదటి జిల్లా కార్యదర్శిగా తెలంగాణ సాయుధ పోరాట యోధుడు అన బేరి ప్రభాకర్ రావు పని చేసిన గడ్డ అని అమృతలాల్ శుక్ల,చెన్నమనేని నాగేశ్వరరావు,డాక్టర్ చిట్టి వెంకటరమణ రావు,దేశిని చిన్న మల్లయ్య,చాడ వెంకట్‌రెడ్డి లాంటి వారు జిల్లా కార్యదర్శులుగా పని చేసి ఎన్నో ఉద్యమాలు చేశారు.ప్రధానంగా భూమిలేని నిరుపేదలకు దున్నేవాడికి భూమి కావాలని అనేక భూ పోరాటాలు నిర్వహించారు.మెట్ట ప్రాంతాల రైతులకు సాగునీరు అందించడానికి శ్రీరామ్ సాగర్ వరద కాలువ కోసం అనేక ఉద్యమాలు నిర్వహించి మహంతర పోరాటాల మూలంగా నేడు మిట్ట ప్రాంతాలకు నీరు అందుతుందని అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్ల స్థలాలు,పెన్షన్‌లు ఇప్పించడంతో పాటు అనేక మందికి అసల్ ల్యాండ్ భూములు పంపిణీ చేసిన చరిత్ర సిపిఐ పార్టీకే దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కన్నం సదానందం,రేగుల కుమార్,ఎండి బాదుల్లా,కార్యవర్గ సభ్యులుగోదారి లక్ష్మణ్,బొజ్జ సదానందం,మోతే రాజయ్య,ఎండి నాగూర్,రవి,తదితరులు పాల్గోన్నారు.

### హుజురాబాద్‌లో

**ప్రజా పక్షం/హుజురాబాద్ :** బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం చేసి దేశ స్వాతంత్ర్య కోసం అనేక మంది పోరాట వీరులను త్యాగం చేసిన సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న ఏకైక పార్టీ సిపిఐ అని, పేద ప్రజల పక్షాన నిరంతరం ఉద్యమాలు చేస్తున్న పార్టీ సిపిఐ అని హుజురాబాద్ మండల కార్యదర్శి గోవిందుల రవి అన్నారు. హుజురాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పార్టీ జెండాను మండల కార్యదర్శి గోవిందుల రవి ఆవిష్కరించారు. ఈ సందర్బంగా రవి మాట్లాడుతూ కార్మికుల, రైతుల, విద్యార్థి, యువజనుల పక్షాన మహోత్తరమైన పోరాటాలు చేసి అనేక విజయాలు సాధించిన చరిత్ర సిపిఐకి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాంగోపాల్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్, జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్, రమేష్, మల్లేష్, మల్లయ్య, రాజు, రవి పాల్గొన్నారు.

### గోదావరిఖనిలో

**ప్రజాపక్షం/గోదావరిఖని :** భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) శత వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం గోదావరిఖనిలోని ఎఐటీయూసీ నగర సమితి ఆధ్వర్యంలో సిమ్స్ వైద్య కళాశాల కార్మికుడు నీలం భిక్షపతిని ఘనంగా సన్మానించారు. వైద్య సేవలను గుర్తించి కార్మికుడిని శాలువా, పూలమాలతో సత్కరించినట్లు ఎఐటీయూసీ నగర సమితి అధ్యక్షులు అబ్దుల్ కరీం, ప్రధాన కార్యదర్శి శనిగరపు చంద్రశేఖర్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వందేళ్ల చరిత్ర ఉన్న సీపీఐ పార్టీ ఎల్లప్పుడూ కార్మిక పక్షాన నిలబడి పోరాటాలు చేస్తున్నదని తెలిపారు.

### ఇల్లందకుంటలో

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** సిపిఐ పార్టీ 100వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జెండాను ఇల్లందకుంట సిపిఐ మండల కార్యదర్శి మాదారపు రత్నాకర్ గౌడ్ ఆవిష్కరించారు.ఈ సంధర్భంగా రత్నాకర్ గౌడ్ మాట్లాడుతూ కార్మికుల, రైతుల, విధ్యార్థి యువజనుల పక్షాన సిపిఐ మహోత్తరమైన పోరాటాలు చేసి విజయాలు సాధించిన చరిత్ర సిపిఐకి ఉందన్నారు. దున్నేవాడికి భూమి కావాలని, ప్రజలకు కూడు, గుడ్డ ఏర్పాటు చేయాలనే కార్యక్రమ ఎజెండాను ప్రభుత్వాల ముందు పెట్టి సాధించడంలో క్రియాశీలకమైన పాత్ర సిపిఐ పోషించిందన్నారు. భవిష్యత్తులో సిపిఐని మరింత బలోపేతం చేస్తామన్నారు. కార్యక్రమంలో రాంగోపాల్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి లద్దునూరి విష్ణు, ఎండి అజీమ్, అవినాష్, గూడెపు రాకేష్, జగదీష్ తదితరులున్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ మండల అధ్యక్షురాలు



**ప్రజాపక్షం/గోదావరిఖని :** పెద్దపల్లి జిల్లా అంతర్గాంలో బిఆర్ఎస్ పార్టీ మహిళా మండల కమిటి అధ్యక్షురాలు కుర్ర కృష్ణవేణి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కృష్ణవేణితోపాటు ఆమె భర్త కుర్ర శ్రీనివాస్, పలువురు మహిళలు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కృష్ణవేణి నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ పాల్గొన్నారు. కృష్ణవేణి, శ్రీనివాస్‌లతోపాటు పలువురికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు. పదేళ్ల పాటు మండల అధ్యక్షురాలిగా సేవలు అందించిన కృష్ణవేణి చేరిక సంతోషం కలిగించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపడ్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మక్కన్‌సింగ్ అన్నారు. ప్రతి గ్రామంలో మహిళలతో మాట్లాడి వారు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరేలా ప్రచారం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఎ.రవినాయక్, పార్టీ మండల అధ్యక్షుడు పెండ్రు హన్మాన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఒల్లెపు స్వామి, నాయకులు పూదరి సత్తయ్యగౌడ్, జి.శంకర్‌రెడ్డి, కె.నూకరాజు, బి.తిరుపతినాయక్, కుర్ర సన్ని, కుర్ర రిషి, జి.నాగరాజు, చింతల ప్రసన్నలు పాల్గొన్నారు.

## జంగిల్ కటింగ్ పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/గోదావరిఖని:** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలోని ప్రధాన రహదారికి ఇరువైపుల పెరిగిన చెట్లు, పొదల తొలగింపు పనులను రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ సతిమణి మనాలి ఠాకూర్ ప్రారంభించారు. జెసిబితో రోడ్డుకు ఇరువైపుల పెరిగిన పొదలను తొలగించారు. వాహనదారుల రాకపోకలకు ఇబ్బంది తలెత్తకుండా, రోడ్డు ప్రమాదాలు జరగకుండా చెట్ల పొదల తొలగింపు పనులను చేపట్టినట్లు టిటిఎస్ అంతర్గాం సర్పంచి అంబోతు రవికుమార్ నాయక్ తెలిపారు.

## కుల్చిన చోటే తిరిగి షాపు నిర్మాణం చేసి ఇవ్వాలి



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు స్పందించి సిరిసెట్టి మల్లేష్ షాపు కుల్చిన చోటే తిరిగి షాపు నిర్మాణం చేసి ఇవ్వాలని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కుల్చివేతలకు నిరసనగా శుక్రవారం అఖిల పక్ష జే.ఎ.సి ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. స్థానిక మున్సిపల్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ముందు అఖిల పక్ష జే.ఏ.సి మహాధర్నా చేపట్టారు. గత 6 రోజులుగా మల్లేష్ న్యాయం చేయాలని ఇక్కడి రాజకీయ కార్మిక కుల సంఘాలు అఖిల పక్ష జే.ఏ.సీ గా ఏర్పాడి ఆందోళన చేస్తుంటే స్థానిక మున్సిపల్ అధికారులు గాని ఎమ్మెల్యే గాని స్పందించకపోవడం ఎంటని ప్రశ్నించారు. ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ బాధ్యత తీసుకుని మల్లేష్ షాపు నిర్మాణం చేయించాలని డిమాండ్ చేశారు. చిరు వ్యాపారులకు బస్టాండ్ రాజేష్ థియేటర్ సమీపంలో నిర్మిస్తున్న నిర్మాణాల తరహాలో సింగరేణి యాజమాన్యం షాపులు నిర్మాణంచేసి ఉచితంగా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమం లో అఖిల పక్ష జే.ఏ.సి మూల విజయ రెడ్డి,కౌశిక హరి ,గోపు అయిలయ్య యాదవ్ ,వర్గపల్లి రవి, నారాయణదాసు, మారుతి, తోట వేణు ,ఇరికిల్ల రాజనర్సయ్య , జే.వి.రాజు, కృష్ణ ,కందుల సంధ్యా రాణి, కొండపర్తి సంజీవ్, కోమళ్ల మహేష్, పిడుగు కృష్ణ , కల్వచర్ల కృష్ణవేణీ, గాధం విజయ, జనగామ కవిత, సరోజిని ,బాదె అంజలి, నారాయణ,దాసు, మారుతి, బోడ్డుపల్లి శ్రీనివాస్, నూతి తిరుపతి, మేతుకు దేవరాజ్ ,చిలుక ప్రసాద్, ఇరుగురాళ్ల శ్రావన్ ,గోపాల కృష్ణ ,అర్శనపల్లి శ్రీనివాస్ ,గుంపుల లక్ష్మి, గుర్రం లక్ష్మి ,కనకలక్ష్మి , సూజాత,తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత లోపంతో నిర్మించి ప్రభుత్వంపై నిందలా..?




**ప్రజాపక్షం/ముత్తారం:** బీఆర్ఎస్ ప్రభుత్వం లో నాణ్యత లోపంతో పనులు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశం లో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుపై మండిపడ్డారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఐటి,పరిశ్రమలు, శాసన శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు గురించి తప్పుగా మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు.రాష్ట్ర మంత్రి అయిన శ్రీధర్ బాబును ఏకవచనంతో సంబోధిస్తే,కుటుంబ సభ్యుల జోలికి వస్తే చూస్తూ ఊరుకోమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పై మండిపడ్డారు.న్యాయవాద దంపతులను నడిరోడ్డుపై నరికి చంపిన కేసులో ఇప్పుడు సిబిఐ ఎంక్వయిరీ జరుగుతుండడంతో పుట్ట మధు కు భయంతో తప్పుడు మాటలు మాట్లాడుతున్నారన్నారు. మంత్రి శ్రీధర్ బాబు చేస్తున్నటువంటి అభివృద్ధిని చూసి ఓర్వలేక తన ఉని కోసం పుట్ట మధు అసత్య పు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. నిజ నిజాలు తెలుసుకొని మాట్లాడాలని, ఇప్పటికైనా మంత్రి శ్రీధర్ బాబు,యువ నాయకులు శ్రీనుబాబు,కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్యపు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో లీడర్లు దొడ్డ బాలాజీ,మద్దెల రాజయ్య, యాదగిరి రావు, వినీత్, శంకర్, చారి,తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా నిలిచి పోరాడేది సిపిఐ



**ప్రజాపక్షం/వీణవంక:** భారతదేశంలో వంద సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఏకైక పార్టీ సిపిఐ అని, బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం చేసి దేశ స్వాతంత్రం కోసం అనేక మంది పోరాటవీరులను త్యాగం చేసిన సిపిఐ వంద సంవత్సరాలుగా పేద ప్రజల పక్షాన నిరంతరం ఉద్యమాలు చేస్తోందని సిపిఐ వీణవంక మండల కార్యదర్శి ఇజ్జగిరి రాంగోపాల్ అన్నారు. శుక్రవారం సిపిఐ 100వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని వీణవంక మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పార్టీ జెండాను మండల కార్యదర్శి రాంగోపాల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాంగోపాల్ మాట్లాడుతూ దేశంలో సంవత్సరాలుగా కార్మికుల, రైతుల, విద్యార్థి, యువజనుల పక్షాన మహత్తరమైన పోరాటాలు చేసి అనేక విజయాలు సాధించిన చరిత్ర సిపిఐకి ఉందన్నారు.రానున్న రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభించే ప్రజావ్యతిరేక విధానాలపై సిపిఐ అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తామని, భవిష్యత్ భారత దేశ రాజకీయాలకు ఎర్రజెండానే ప్రత్యామ్నాయమని, వీణవంక మండలంలో గ్రామ గ్రామాన సిపిఐని విస్తరిస్తామని, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో రత్నాకర్, బుర్ర సతీష్, బాలగోని చిరంజీవి, తాటికంటి ప్రకాష్, పూదరి వినయ్ తదితరులున్నారు.

## జనవరి 4న డిటిఎఫ్ విద్యా సదస్సును విజయవంతం చేయండి



**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ లో జనవరి 4న డీటీఎఫ్ ఆధ్వర్యంలో తెలంగాణ రైసింగ్ 2047 విద్యారంగంపై నిర్వహించే విద్యా సదస్సు కరపత్రాన్నిరాష్ట్ర పూర్వ కార్యదర్శి కోహెడ చంద్రమౌళి శుక్రవారం కరీంనగర్ ఓల్డ్ హైస్కూల్ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక నిధులు కేటాయిస్తానని తన మ్యానిఫెస్టోలో చెప్పి దానికి విరుద్ధంగా విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని, రాష్ట్రంలో ఏ ఒక్క పాఠశాల ను మూసివేయనని చెప్పి ఇప్పుడు 1400 కు పైగా పాఠశాలలు మూసివేయడానికి నిర్ణయం తీసుకుందని, ఇప్పటికైనా విద్యా రంగానికి అధిక నిధులు కేటాయించాలని, పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి పాటుపడాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి మాట్లాడుతూ, ఉద్యోగులకు సంబంధించి మెడికల్ రీయింబర్స్మెంట్ బిల్లులు, జీపిఎఫ్ పార్ట్ ఫైనల్ బిల్లులు అనేకం పెండింగ్‌లో ఉన్నాయని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చకినాల రామ్‌మోహన్ మాట్లాడుతూ ఉద్యోగులకు రావాల్సిన ఐదు డీఏలు పెండింగ్ లో ఉన్నాయని ప్రభుత్వం వెంటనే డీఏలు మంజూరు చేయాలని, ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్స్ వెంటనే రాకపోవడంతో ఆర్థిక భారాన్ని మోయలేక కొందరు, అనారోగ్యంతో కొందరు మరణిస్తున్నారని కాబట్టి ప్రభుత్వం వెంటనే రిటైర్మెంట్ బెనిఫిట్స్ విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు కె.నారాయణరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు తాళ్ల తిరుపతి, ఉయ్యాల శంకర్, రాష్ట్ర పూర్వ ఆడిట్ కమిటీ కన్వీనర్ ఏసు రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జయప్రద గౌతమి, రాంకిరణ్, సి.హెచ్.దామోదర్, కె. రాజమౌళి పాల్గొన్నారు.

## నూతన సారథులకు ఎమ్మెల్యే సన్మానం

**ప్రజాపక్షం/గోదావరిఖని :** గోదావరిఖని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇటీవల నూతనంగా గెలుపొందిన సర్పంచులు, ఉప సర్పంచులకు రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్, ఆయన సతిమణి మనాలి ఠాకూర్ శుక్రవారం సన్మానించారు. అంతర్గాం మండలంలోని 15, పాలకుర్తి మండలంలోని 16 గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులను ప్రత్యేకంగా సన్మానించారు. మేజర్ పంచాయతీలకు రూ.10 లక్షలు, చిన్న పంచాయతీలకు రూ.5 లక్షల నిధులను సీఎం రేవంత్‌రెడ్డి మంజూరు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడ్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను వార్డు సభ్యుల సహకారంతో ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే కోరారు. ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు ప్రయత్నించాలన్నారు. అవసరమైన నిధులు కేటాయించడంతోపాటు గ్రామ సమస్యలను పరిష్కరించేందుకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీలు, వర్గాలు, నాయకులకు అతీతంగా పని చేయాలన్నారు. అదేవిధంగా ఓటమి పాలైన వారు కూడ బాధపడవద్దన్నారు. రానున్న రోజుల్లో వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని, పార్టీ సేవలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైసమ్మ గుడి పునర్నిర్మాణం

**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం పట్టణంలోని రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద రోడ్డు పక్కన ఉన్న మైసమ్మ గుడిని గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో కూలింది. శుక్రవారం రామగుండం పోలీసులు స్థానిక ప్రజల సహకారంతో తిరిగి నూతన మైసమ్మ గుడిని పునర్నిర్మించి పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ. సంధ్యారాణి, పైతరి రాజు, జె.శ్రీకాంత్, కొమురయ్య, శ్రీనివాస్ పటేల్, మద్ది అన్వేష్‌రెడ్డి, జ్ఞానశేఖర్, మామిడి సాయి చరణ్, బండి రమేష్, దాసరి అరవింద్, నాని నరేష్, టోని, సూర్య, రాజశేఖర్, సోను సాగర్, వినోద్‌కుమార్, గన్న బబ్బులు, రాకేష్, కార్తీకలు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/రామగిరి:** కల్వచర్ల గ్రామానికి చెందిన మొగిలి దుర్గయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయాన్ని క్లబ్ డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి లయన్స్ క్లబ్ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే స్పందించిన లయన్స్ క్లబ్ సభ్యులు తమ సహకారంతో బాధిత కుటుంబానికి రూ.6,000/ ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ సమాజంలో ఆపదలో ఉన్న కుటుంబాలకు సహాయ సహకారాలు అందించడం లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ కోఆర్డినేటర్ మొల్మూరి శ్రీనివాస్, సభ్యులు అసం తిరుపతి, గొట్టిముక్కల మల్లేష్ గౌడ్ ,పాల్గొన్నారు.

## డివైడర్ చిన్నదిగా నిర్మించాలి..!

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** మండలంలోని పాతబస్టాండ్ నుండి నారాయణపూర్ శివారు వరకు నిర్మించిన డివైడర్ వెడల్పుగా ఉండని ఇదివాల ఇరుకుగా ఉండని ఎల్లారెడ్డిపేట వాస్తవ్యులు వ్యాపారస్థులు చాల ఇబ్బందిగా ఉందని అంటున్నారు.గత కొన్ని రోజులుగా ఉన్న సమస్య ఇప్పటి పాలకవర్గం తీర్చుతుందా లేదా అనే సంశయంలో ఉన్నారు.స్థానికంగా ఈ విషయం చర్చనీయంశంగా మారింది.పలు భారివాహనాలు వెళ్ళడంతో చాల ఇబ్బందిగా ఉందని ప్రధానరహదారి మార్గంలో నిర్మించదగ్గ నిర్మాణం గ్రామపరిధిలోని బైపాస్ వద్ద ఇంతపెద్ద నిర్మాణం పట్ల గత కొన్ని సంవత్సరాలుగా ఇబ్బందిగా ఉందని పలువురు పేర్కొంటున్నారు.నూతనంగా ఏర్పడ్డ పాలకవర్గం గ్రామసభలో ఈ అంశంపై చర్చించి నిర్ణయం తీసుకుని పరిష్కార దిశగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.డివైడర్ పూర్తిగా తొలగించకుండా కాస్త చిన్నదిగా చేస్తే ప్రయాణికులకు,వాహనాలకు,ప్రజలకు ఇబ్బంది కలుగకుండా సౌకర్యవంతంగా ఉంటుందని గ్రామస్థులు భావిస్తున్నారు. అంతేకాకుండా వారసంత రోడ్డుమధ్యలోనే నిర్వహిస్తున్నారని మార్కెట్ యార్డుకు కేటాయించిన స్థలానికి తరలించాలని అంటున్నారు. కొత్తగా ఏర్పడిన పాలకవర్గం ఏం నిర్ణయం తీసుకుంటుందో ఆసక్తిగా పలువురు ఎదురుచూస్తున్నారు.

# కమ్యూనిస్టులు లేని పోరాటాలు లేవు

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్

**ప్రజాపక్షం / మంచిర్యాల :** కమ్యూనిస్టులు లేని పోరాటాలు లేవని, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడేది ఎర్రజెండానేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 101వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా కార్యాలయం వద్ద జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన కలవేన శంకర్ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో ఆవిర్భవించిన కమ్యూనిస్టు పార్టీ నేటి వరకు అనేక ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించిందన్నారు. చట్టసభల్లో కార్మికులు, కర్షకులు, విద్యార్థులకు రక్షణ కల్పించే అనేక చట్టాలు చేసిన ఘనత సిపిఐకి ఉందన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడి అనేకమంది కమ్యూనిస్టులు వీరమరణం పొందారని గుర్తుచేశారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి మూడు వేల గ్రామాలను విముక్తి చేసి, పది లక్షల ఎకరాల భూమిని నిరుపేదలకు పంచిన చరిత్ర సిపిఐ సొంతమన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమం లోనూ పార్టీ కీలకపాత్ర పోషించిందన్నారు. పార్టీ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జనవరి 18న ఖమ్మంలో నిర్వహించే శతజయంతి ముగింపు ఉత్సవాల భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభకు కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, కర్షకులు, మేధావులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రేగుంట చంద్రశేఖర్, జోగుల మల్లయ్య, ఇప్పకాయల లింగయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఖలీందర్ అలీఖాన్, లింగం రవి, జిల్లా సమితి సభ్యులు మిట్టపల్లి పౌలు, మిర్యాల రాజేశ్వరరావు, పూజారి రామన్న, వనం సత్యనారాయణ, చాడా మహేందర్ రెడ్డి, నాయకులు బియ్యాల రాజేశం, మారపల్లి రవి, మెరుగు రాజేశం, గుమాస మల్లేష్, మామిడాల సత్యనారాయణ, సిరికొండ రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో ఆధ్యాత్మిక స్ఫూర్తి నింపుతున్న సత్యమేవ జయతే



**ప్రజాపక్షం / తిర్యాణి :** తిర్యాణి మండలంలోని గ్రామాల్లో సత్యమేవ జయతే ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భజనలు, సత్సంగాలు ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తున్నాయని ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందన్ కృపాకర్, రాష్ట్ర కోశాధికారి వల్లి శెట్టి లక్ష్మీ శేఖర్ అన్నారు. గ్రామాల్లోని పూజారులకు ఫౌండేషన్ తరపున ప్రతిభ ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తి స్ఫూర్తితో గ్రామాల వాతావరణంలో సానుకూల మార్పులు వస్తున్నాయన్నారు. భజనలు, సత్సంగాలు ప్రజల మధ్య ఐక్యతను, పిల్లలు, పెద్దల్లో క్రమశిక్షణను పెంచుతున్నాయని తెలిపారు. సమాజంలో చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా ఆధ్యాత్మిక కార్యక్రమాలు దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. ప్రతిరోజూ దేవాలయాలకు వెళ్లడం ద్వారా గ్రామీణ సంస్కృతికి నూతన ఊపు వస్తోందన్నారు. అంగవైకల్యంతో బాధపడుతున్న వారికి ఉచితంగా కృత్రిమ అవయవాలు, అనాథ పిల్లలకు వార్షిక ఆర్థిక సహాయం, ప్రతిభావంతులైన విద్యార్థులకు విద్యా సాయం అందిస్తున్నామని వివరించారు. దేవాలయాలు లేని గ్రామాల్లో నిర్మాణానికి నిధులు సమకూరుస్తామని, పాఠశాలల్లో సేవా కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కొమురం భీం జిల్లా ఇన్‌చార్జి మూలమట్టం శివ, మంచిర్యాల జిల్లా ఇన్‌చార్జి ఆసం అశోక్, హిందూ సేవకర్త వేణుగోపాల్, బిజెపి మాజీ మండల అధ్యక్షుడు పులి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాత అండర్ గ్రౌండ్ అలవెన్స్ రికవరీ నిలిపివేయాలి

**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** గతంలో సర్ఫేస్ లో పనిచేసిన కార్మికుల నుండి అండర్ గ్రౌండ్ అలవెన్స్ లు రికవరీ చేస్తామని యాజమాన్యం ఇచ్చిన లేఖలను తక్షణమే నిలిపివేయాలని సిఐటియు బ్రాంచ్ కమిటీ సభ్యులు కస్తూరి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. శుక్రవారం శ్రీరాంపూర్ లోని ఆర్కే న్యూటెక్ లో అసిస్టెంట్ పిట్ సెక్రటరీ అరిగే సందీప్ అధ్యక్షతన కార్మికుల నుండి సంతకాలను సేకరించారు. అనంతరం షిఫ్ట్ ఇంచార్జి డిప్యూటీ మేనేజర్ సాత్విక్ కు వినతి పత్రం అందజేశారు. కంపెనీ అవసరాల నిమిత్తం కార్మికులతో సర్ఫేస్ లో పని చేయించుకున్నారని తెలిపారు. అప్పుడు పట్టించుకోకుండా ఇన్ని నెలల తర్వాత ఇప్పుడు అండర్ గ్రౌండ్ అలవెన్స్ రికవరీ చేస్తామని లేఖలు ఇవ్వడం సరైన పద్ధతి కాదన్నారు. గుర్తింపు సంఘం నాయకులు గతంలోనే మాట్లాడామని చెప్పినప్పటికీ, ఇప్పటికీ రికవరీ లేఖలు రావడం వారి వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. యాజమాన్యం వెంటనే ఈ నిర్ణయాన్ని విరమించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు శ్రీకాంత్, రాజయ్య, రమేష్, ప్రతాప్, లింగమూర్తి, తిరుపతి, రవి, రాజేష్, కార్మికులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య విలువలపై విద్యార్థులకు అవగాహన

స్లేట్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి



**ప్రజాపక్షం / జన్నారం :** విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు, ప్రపంచ జాతీయ సమస్యలపై అవగాహన పెంపొందించాలని స్లేట్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. విద్యార్థుల కోసం మోడల్ యునైటెడ్ నేషన్స్, మోడల్ లోక్‌సభ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని, సంభాషణా నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఈ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. భవిష్యత్తులో ఇలాంటి విద్యా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మూడు పాఠశాలల విద్యార్థులు వివిధ దేశాలు, పార్లమెంట్ సభ్యుల పాత్రలను పోషించి అంతర్జాతీయ, జాతీయ అంశాలపై చర్చలు జరిపారు. మోడల్ యునైటెడ్ నేషన్స్ లో అంతర్జాతీయ శాంతి, భద్రత, పర్యావరణ సమస్యలపై, మోడల్ లోక్‌సభలో దేశాభివృద్ధి, ప్రజాసంక్షేమ విధానాలపై విద్యార్థులు తమ వాదనలను వినిపించారు. విద్యార్థులు విమర్శాత్మక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలను ప్రదర్శించారు.ముఖ్య అతిథిగా సొగని కొమురయ్య హాజరయ్యారు. వివేకానంద హైస్కూల్, అద్వైత ఇంటర్నేషనల్ స్కూల్ (కరీంనగర్), భూపాల్ వేదం స్కూల్ (నిర్మల్), శ్రీనివాస సాధన స్కూల్ (కరీంనగర్), మేడమ్ క్లారా హైస్కూల్ (హైదరాబాద్) ప్రతినిధులు, స్లేట్ గ్రూప్ ఫౌండర్ ఏనుగు సుభాష్ రెడ్డి, డైరెక్టర్ ఏనుగు రజిత రెడ్డి, రమాదేవి, ప్రిన్సి

## గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ



**ప్రజాపక్షం / తిర్యాణి :** తిర్యాణి మండలంలోని గంభీరావుపేట, గుడిపేట గ్రామాల్లో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందును పంపిణీ చేశారు. ఆయా గ్రామాల్లోని జీవాలకు పశువైద్య సిబ్బంది మందులు వేశారు. ఈ సందర్భంగా 214 గొర్రెలకు, 476 మేకలకు నట్టల నివారణ మందును అందించారు. ఈ కార్యక్రమంలో గంభీరావుపేట సర్పంచ్ జుమ్మిడి కిష్టయ్య, గుడిపేట సర్పంచ్ మాధవి తులసి, మండల పశు వైద్యాధికారి ఎస్. సాగర్, సిబ్బంది సురేష్, మనోహర్, రాకేష్, సంతోష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రపంచమంతా జరుపుకునే పండుగ క్రిస్మస్

మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు



**ప్రజాపక్షం / లక్షెట్టిపేట :** కుల మత భేదం లేకుండా ప్రపంచమంతా జరుపుకునే పండుగ క్రిస్మస్ అని మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. గురువారం క్రిస్మస్ పండుగ సందర్భంగా మండలంలోని పలు చర్చిలను సందర్శించి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. దేవుని కృప, కరుణ, కటాక్షం అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఫాదర్ డేవిడ్ పాల్, చర్చి కమిటీ సభ్యులతో కలిసి కేక్ కట్ చేశారు. కమిటీ సభ్యులు బాల శౌరి, సుమన్, చక్రవర్తి, ప్రశాంత్, తరల్ల విజయ్ కుమార్, అజయ్, ప్రశాంత్, జాడి పౌల్, జీవరత్నం, టీన, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాధనాన్ని దోచుకుంటే సహించేది లేదు

బిఆర్ఎస్వి పట్టణ అధ్యక్షుడు ఎండి నయాబ్



**ప్రజాపక్షం / చెన్నూరు :** అధికారం చేతిలో ఉందని ప్రజాధనాన్ని దోచుకుంటే సహించేది లేదని బిఆర్ఎస్వి పట్టణ అధ్యక్షుడు ఎండి నయాబ్ హెచ్చరించారు. ఇటీవలే మంత్రి ప్రారంభించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిధుల వినియోగంపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 7 కోట్ల 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన మార్కెట్ భవనాన్ని రెండేళ్ల క్రితమే అప్పటి మంత్రి హరీష్ రావు ప్రారంభించారని గుర్తుచేశారు. ప్రభుత్వం మారిన తర్వాత భవన బాగోగులు గాలికి వదిలేసి, కనీస మరమ్మతులు కూడా చేయకుండా మంత్రి గడ్డం వివేక్ మరోసారి ప్రారంభించడం సిగ్గుచేటన్నారు. తట్టెడు మట్టి కూడా పోయకుండా అదనంగా 2 కోట్ల 35 లక్షల రూపాయల నిధులు పెంచడం ప్రజాధనాన్ని దోచుకోవడమేనని ఆరోపించారు. అక్రమాలను ప్రశ్నిస్తున్న వారిపై కేసులు పెట్టడం, అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఆ నిధులను చెన్నూరు ప్రజల సంక్షేమానికి వినియోగించాలని, లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కముటం మనోహర్, చిన్నాల ప్రశాంత్ రెడ్డి, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా క్రీడల అధికారికి ఘన సన్మానం

గిరిజన కుటుంబం ఉన్నత విద్య అభ్యసించడం గర్వకారణం



**ప్రజాపక్షం / తిర్యాణి :** మారుమూల ప్రాంతమైన తిర్యాణి మండలం నుండి జిల్లా క్రీడా అధికారిగా ఎంపికైన మడావి షేక్ దంపతులను ఏదులపాడు నూతన సర్పంచ్ పార్వతి అంబారావు దంపతులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మడావి షేక్ పిల్లల్లో ఒకరు ఎంబిబిఎస్ సీటు, ఇద్దరు ఎన్ఐటి సీట్లు సాధించడంతో వారిని ప్రత్యేకంగా సత్కరించారు. గిరిజన కుటుంబంలో పుట్టి ఉన్నత పదవులు చేపట్టడం, ఉన్నత విద్యను అభ్యసించడం గర్వకారణమని సర్పంచ్ దంపతులు కొనియాడారు. తమ కుటుంబీకులు ఇలా రాణించడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందని తెలిపారు. అనంతరం నూతనంగా గెలుపొందిన సర్పంచ్ పార్వతి అంబారావు దంపతులను జిల్లా క్రీడల అధికారి కుటుంబ సభ్యులు శాలువాలతో సత్కరించారు. మాజీ జెడ్పిటిసి దంపతులు వేద్మ కమల యశ్వంత్ రావ్, స్టాఫ్ నర్స్ లక్ష్మి పాల్గొన్నారు.

## సెలవు రోజున విధి నిర్వహణ.. ఇందిరమ్మ ఇళ్ల మార్క్‌అవుట్

**ప్రజాపక్షం / సిర్పూర్ టి :** సిర్పూర్ టీ మండలంలోని చీలపల్లి, పుసుగూడ, మేడిపల్లి (రావణ్‌పల్లి) గ్రామాలలో క్రిస్మస్ పండుగ సెలవు దినమైనప్పటికీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన మార్క్‌అవుట్ కార్యక్రమం కొనసాగింది. ఎంపిడిఒ సత్యనారాయణ, హౌసింగ్ ఏఈ షాజీ ఉద్దీన్, పంచాయతీ కార్యదర్శితో కలిసి అధికారులు గ్రామాలను సందర్శించి లబ్ధిదారుల వివరాలను పరిశీలించారు. పుసుగూడ గ్రామంలో చీలపల్లి సర్పంచ్ మనేపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసి స్థలాలను మార్క్‌అవుట్ చేశారు. అర్హులైన పేద కుటుంబాలకు శాశ్వత నివాసం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం పనులను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. పండుగ రోజు కూడా ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేళ్లు కోడప ముత్తు, కొడప పగ్గు, సిడం లేతు, ఉప సర్పంచ్ మొగిలి శివ ప్రసాద్, వార్డు సభ్యుడు జెల్ల నగేష్, పంచాయతీ కార్యవర్గం, పంచాయతీ కార్యదర్శి సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# నూతన ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవనంలో ఆదివాసి నాయకపోడ్ సంఘం ఆధ్వర్యంలో ఇటీవల ఎన్నికైన గ్రామ ప్రజా ప్రతినిధుల జిల్లా స్థాయి సమావేశం అత్యంత వైభవంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ గ్రామాల నుండి నూతనంగా ఎన్నికైన సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డు సభ్యులను సంఘం నాయకులు శాలువాలు,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ప్రజాసేవలో తొలి అడుగు వేసిన తమ సామాజిక వర్గ ప్రతినిధులను గౌరవించుకోవడం సంతోషదాయకమని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.అనంతరం జరిగిన సమావేశంలో ఆదివాసి నాయకపోడ్ సమాజ అభ్యున్నతి,గ్రామాల సమస్యలు,ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు పై నిస్తృతంగా చర్చించారు.ఈ సమావేశం అనంతరం ఆదివాసి నాయకపోడ్ ప్రజాప్రతినిధుల సంఘం నిర్మల్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.సంఘం జిల్లా అధ్యక్షుడిగా పూస్పూర్ సర్పంచ్ సంగేమ్ నర్సన్న,ప్రధాన కార్యదర్శిగా రాయదారి సర్పంచ్ బంక తిరుపతి ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షుడిగా అర్జం లింగన్న,నాగేష్,నాగేందరసంయుక్త కార్యదర్శులుగా కస్తూరి అర్జున్(పెంబి),నేరేడు శివరాం(సాకేర),కోశాధికారిగా శాంతి కుమార్,అధికార ప్రతినిధిగా మాదస్తు భీమన్న, మహిళా కార్యదర్శిగా సిరం రాజమణి ఎన్నికయ్యారు .కార్యవర్గ సభ్యులుగా మధుకర్(ఇలేగాం),మహేష్(గోదాపూర్)లను నియమించారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ..జిల్లాలోని ఆదివాసి నాయకపోడ్ ప్రజాప్రతినిధులు సమస్యలను సమన్వయంతో పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.గ్రామాల అభివృద్ధి,సమాజ హక్కుల



పరిరక్షణతో పాటు విద్య,ఉపాధి,ఆరోగ్య రంగాల్లో ప్రజాప్రతినిధులందరూ ఏకతాటిపై ఉండి పనిచేస్తారని వారు స్పష్టం చేశారు. కుమార్,జిల్లా కార్యదర్శి సతీష్,విద్యాధికారి సుభాష్,రాష్ట్ర నాయకులు కస్తూరి భీమేష్,శివ శంకర్,కొప్పుల చిన్నయ్య,జిల్లా నాయకులు ముసలి చిన్నయ్య,సుంచు శ్రీనివాస్, లింగన్న ,ఇతర నూతన కార్యవర్గానికి సన్మానం పొందిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన..

**ప్రజాపక్షం/తానూర్ :** ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.శుక్రవారం మండల కేంద్ర గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ జాదవ్ సుగంధ బాయి మాధవరావు పటేల్,ఆధ్వర్యంలో బైంసా పట్టణ వేంకటేశ్వర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ శ్రీకాంత్,మణికంఠ,రోజా రాథోడ్, వారు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ఈ శిబిరాన్ని నిర్వహించారు.మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల నుంచి వచ్చిన రోగులకు డాక్టర్లు,ఉ ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, ఫారుక్ ,వార్డు సభ్యులు రేఖబాయి,సాయినాథ్ పవార్ ,వాజిద్,షాబాజ్ ఖాన్,అలీఖాన్, పండరీ, రామ,రుక్మిణి బాయి,నాగేష్ ,గ్రామస్తులు పింటు మహరాజ్,ఏఎమ్సీ డైరెక్టర్ మౌలా ఖాన్,మాజీ సర్పంచ్ మాధవ్ రావ్ పటేల్, మాజీ ఉప సర్పంచ్ నయుంఖాన్,రఫిక్ ఖాన్ ,షానవాజ్, సోంనాథ్,దార్మోడ్ సుభాష్, భీంరావ్ పవార్,అంబాదాస్ పవార్,యేగేశ్ బండార్లే,జబ్బార్,తాహేర్,శ్రీకాంత్ పవార్,దర్మోడ్ యోగేష్ పాల్గొన్నారు.

## పంచముఖి హనుమాన్ మాసోత్సవ యజ్ఞ నిర్వహణ

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ పట్టణంలోని కొమరం భీమ్ చౌరస్తాలో గల శ్రీ పంచముఖ హనుమాన్ ఆలయ ప్రాంగణంలో శుక్రవారం ఉదయం నిమ్మగడ్డ సందీప్ శర్మ ఆధ్వర్యంలో మాసోత్సవ యజ్ఞ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.గత నెల ప్రతిష్టింపబడ్డ పంచముఖి హనుమాన్ దేవాలయంలో మండల పూజా సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్యర్యంలో యజ్ఞం కార్యక్రమాలను నిర్వహించారు.హనుమాన్ ప్రతిష్ట అనంతరం ప్రతినెల మాసోత్సవ యజ్ఞ కార్యక్రమాలు సంవత్సరం పాటు నిర్వహించి వార్షికోత్సవ కార్యక్రమం జరుపుకోవడం జరుగుతుందని,దీని వల్ల గ్రామ ప్రజల శాంతి సౌభాగ్యాలతో పాటు ఆలయ ప్రతిష్ట బంధనం జరిగి మేలు కలుగుతుందని,పండితులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్ర రాజం దేవేందర్,నరసింహ స్వామి,మధురె రాజేశ్వర్ దంపుతులతో పాటు పలువురు యజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు,అభిషేక అలంకార



కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు అల్లాడి వెంకటేశ్వర్లు,నిర్వాహకులు సింగు ప్రవీణ్ కుమార్,ఎడ్ల రాజేశ్వర్,తోట హనుమంతు,జోగు రాజేశ్వర్,హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మంత్రరాజ్యం సురేష్,డాక్టర్ రాము,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సక్కారం శ్రీనివాస్,గౌరికర్ రాజు,ఎనుగందుల సాయి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటలతో మానసికల్లాసం చెడు వ్యాసనలకు దూరం

### కబడ్డీ ప్రీమియర్ లీగ్

### ప్రారంభించిన జాన్సన్ నాయక్..

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ నియోజకవర్గం పెంబి మండలం రాంపూర్ గ్రామంలో ఆర్కెపిఎల్ కబడ్డీ ప్రీమియర్ లీగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలను ఖానాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ పాల్గొనిన కబడ్డీ పోటీలు ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో క్రీడలపై ఆసక్తిని పెంపొందించడం ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు శక్తివంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు.అంతకు పూర్వం శెట్టిపల్లి గ్రామం నుండి రాంపూర్ గ్రామానికి వెళ్లే వాగు మార్గంలో వెళ్లడానికి ఎలాంటి సౌకర్యం లేకపోవడంతో



వాగు నీటిలో తేప్పెపై ప్రయాణించి రాంపూర్ గ్రామానికి చేరుకున్నారు.పెంబి మండలంలో వివిధ గ్రామాలకు సరైన రోడ్డు వసతి లేదని,ఆయా గ్రామాలక రోడ్ సౌకర్యం కల్పించాలని అన్నారు.జాన్సన్ నాయక్ వెంట నరేందర్ రెడ్డి, గాండ్ల శంకర్,బైరెడ్డి గంగారెడ్డి,సుతారి మహేందర్, కోక్కుల ప్రదీప్,బాలాజీ,మల్లేష్,ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు,యువకులు కార్యకర్తలు ఉన్నారు.

## హనుమాన్ ఆలయ అభివృద్ధికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ పట్టణంలోని ప్రియదర్శిని నగర్ కాలనీలో రూ.30 లక్షలతో శ్రీ కార్య సిద్ధి హనుమాన్ ఆలయ ప్రహరీ గోడ (కాంపౌండ్ వాల్) నిర్మాణానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ముందుగా హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.కాలనీవాసులు,బిజెపి నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

## నాయక్ పోడ్ సేవా సంఘం తరపున సన్మానం

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** ఇటీవల స్థానిక సర్పంచ్ ఎలక్షన్ల లో నూతనంగా ఎన్నుకోబడిన నిర్మల్ జిల్లా అదివాసి నాయక్పోడ్ సర్పంచ్,ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ప్రజా ప్రతినిధుల సంఘం నిర్మల్ జిల్లాలో సమావేశం ఏర్పాటు చేసి జిల్లా సర్పంచులు,ఉప సర్పంచులకు వార్డ్ మెంబర్ ఫోరం ఏర్పాటు చేసి జిల్లాన అధ్యక్షునిగా పుస్పుర్ సర్పంచ్ సంగేమ్ నరసయ్య,ప్రధాన కార్యదర్శి బంక తిరుపతి ఉపాధ్యక్షుడు అర్జున్ లింగన్న నాగేందర్ కోశాధికారి గడ్డం శాంతి కుమార్ అధికార ప్రతినిధి మాదస్తు భీమన్న సంయుక్త కార్యదర్శి కస్తూరి తదితరులు ఈ కార్యవర్గంలో ఏకాభిప్రాయంగా ఎన్నిక చేసి వారికి ఘనంగా సత్కారం చేశారు.

## ఎఎన్ఎంను రెగ్యులర్ చేయాలి

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎస్.టి.యు భవనంలో ఏఎన్ఎం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన.సురేష్ మాట్లాడుతూ 2024 డిసెంబర్ 29న ప్రభుత్వం రాత పరీక్ష నిర్వహించడం జరిగింది.ఫలితాలను విడుదల చేయాలి,ఎన్ సి.డి ఆన్లైన్ విధానాన్ని రద్దు చేయాలి,సమాన పనికి సమాన వేతనం కల్పించాలి,రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి,ఉద్యోగ భద్రత కల్పించాలి,రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి ఉద్యోగ భద్రత హామీ ఇవ్వాలని,ఔట్సోర్సింగ్ ఏఎన్ఎంలకు నెలల పెండింగు వేతనాలు విడుదల చేయాలని,పిఎఫ్ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఏజెన్సీ విధానాన్ని ఈ సమస్య పరిష్కారం కాకుంటే చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించడం జరుగుతుంది. యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జిల్లా ప్రధాన కార్యదర్శి సరస్వతి, శోభ, లక్ష్మి, నుస్రత్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో పలువురి చేరిక

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ మండల సింగపూర్ గ్రామంలో గల బీజేపీ,కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ గులాబీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.రోజున పార్టీ లో చేరారు. జాన్సన్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే బీఆర్ఎస్ పార్టీ తుఫాన్ వేగంతో అధికారంలోకి రావడం ఖాయమని తెలంగాణ ప్రజలకు ఎల్లప్పుడూ గులాబీ జెండాని పార్టీలు తెలంగాణకు చేసింది శూన్యమని,గత పదేళ్ళ పాలనలో తెలంగాణ సాధకులు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో నిలిచిపోయాయని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చేలా ప్రతి కార్యకర్త కంకణబద్ధులై పనిచేయాలని పిలుపునిచ్చారు. రవీందర్,గోపాల్,రూప్ సింగ్ వసంత్,లింగన్న,ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేకలు, గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ

### పశు వైద్యాధికారి రాకేష్

**ప్రజాపక్షం / పెంచికల్ పేట్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మేకలు, గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. మండలంలోని పెంచికల్ పేట్, ఎల్లూర్, ఎల్కపల్లి గ్రామాలలో పశు వైద్యాధికారి రాకేష్ ఆధ్వర్యంలో సర్పంచుల చేతుల మీదుగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 22 నుండి 31 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. రైతులు పశువులకు తప్పనిసరిగా నట్టల నివారణ మందులు వేయించాలని సూచించారు. పశువులు అనారోగ్యానికి గురైతే వెంటనే తమకు సమాచారం అందించాలని, పశు వైద్య సేవలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు షేక్ ఉస్మాన్, భక్తు రాంచందర్, చప్పిడి రవి, ఉప సర్పంచ్ మల్యాల శేఖర్, నాయకులు గణపురం నాగేష్, జునుగరి మధుకర్, పశు వైద్య సిబ్బంది ఆనంద రావు, శివ, శేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తుంగగూడలో అభివృద్ధి పనుల పరిశీలన

**ప్రజాపక్షం / కాసిపేట :** కాసిపేట మండలంలోని తుంగగూడ గ్రామంలో తాటిగూడ సర్పంచ్ మాడావి వెంకటేష్ పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి నీరు సాఫీగా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని పారిశుధ్య కార్మికులకు సూచించారు. గ్రామంలో పనిచేయని వీధిలైట్లను గుర్తించి త్వరలో కొత్త బల్బులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. దెబ్బతిన్న రోడ్ల మరమ్మతుల కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తామని, వాటర్ ట్యాంక్ పరిశుభ్రతను తనిఖీ చేశారు. గ్రామ ప్రజలకు ఏ సమస్య ఉన్నా నేరుగా తనను సంప్రదించాలని, అందరూ కలిసి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చుంచు జనార్ధన్, మేకలు చంద్రయ్య, ముత్యం రాజయ్య, ముత్యం సత్తయ్య, ముత్యాల బుచ్చయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజల సౌకర్యార్థం శానిటేషన్ పనులు



**ప్రజాపక్షం/నేరడిగొండ :** నేరడిగొండ మండలంలోని నాగమల్యాల్,బోరిగాం,కుంటాల,బుగ్గారం తదితర,గ్రామలలో నూతన పాలకవర్గంలు ఏర్పడిన వెంటనే అభివృద్ధి పనులను ప్రారంభించి తమదైన ముద్రను వేసుకుంటున్నారు.సర్పంచులు నందిని అమృత్ కుమార్,వినేష్,కృష్ణ,శుక్రవారం గ్రామల లో ఉన్న పేరుకుపోయిన చెత్త రోడ్డుకు ఇరువైపుల ఉన్న కంచెలను పిచ్చి మొక్కలను రోడ్డుకు అడ్డంగా ఉన్న బండరాల్లను తొలగించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గ్రామ ప్రజల సౌకర్యార్థం శానిటేషన్ పనులను చేశారు.వారు చేసిన పనులకు గ్రామస్తులు వాహనదారులు ఆనందం వ్యక్తం చేశారు.

## ఆలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ పట్టణంలోని రాంరావ్ బాగ్ కాలనీలో రూ.25 లక్షల నిధులతో హనుమాన్ ఆలయ నిర్మాణ పనులకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.అభివృద్ధి నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యేకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రావుల రాంనాథ్,మేసిసెమ్మ రాజు,ముత్యం రెడ్డి,పట్టణ అధ్యక్షుడు సుంకరి సాయి,ఆకుల కార్తీక్,బిజెవైయం జిల్లా అధ్యక్షుడు ఒడిసెల అర్జున్,మాజీ కౌన్సిలర్లు పద్మాకర్,నవీన్,నరేందర్,భూపతి రెడ్డి,పట్టణ నాయకులు శ్రీరామోజు నరేష్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సోషలిజం స్థాపనకోసం విప్లవ ఉద్యమాలు నిర్మిద్దాం

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్

### ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రామయ్య

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** భారత్ దేశంలో శ్రామిక పీడిత వర్గాల విముక్తి కోసం సోషలిజం స్థాపన లక్ష్యంతో ఆవిర్భవించినది భారత కమ్యూనిస్టు పార్టీ,గడిచిన 100 ఏళ్ల కాలంలో ప్రజల పక్షం అనేక చారిత్రాత్మకమైన పోరాటాలు నిర్వహించింది.అనేక త్యాగాల చరిత్ర కలిగిన ఎర్ర జెండాకు వందేళ్ళు నిండిన సందర్భంగా ఖానాపూర్ పట్టణంతో పాటు వివిధ గ్రామాలలో ఎర్ర జెండాలు ఆవిష్కరించడం జరిగింది.పట్టణంలో ఎన్టీఆర్ చౌక్ వద్ద జరిగిన సమావేశంలో సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రామయ్య మాట్లాడుతూ దేశాన్ని పీడిత వర్గాల నుండి విముక్తి చేయడం,ఉత్పత్తి సాధనలు సమాజానికి చెందేలా కార్మిక కర్షక రాజ్యం కోసం సమసమాజ స్థాపన కోసం అనేక పోరాటాలు జరిగాయని,స్వతంత్ర్య ఉద్యమంలో కమ్యూనిస్టులు అత్యంత క్రియాశీలక పాత్ర వహించరాని,వెయిలాది మంది అమరులు అయ్యారని,వంద ఏళ్ల విప్లవ పోరాటాల అనుభవంతో భారత దేశంలో రాబోయే కాలంలో బలమైన ఐక్య విప్లవ కమ్యూనిస్టు పార్టీని సరియనై సైద్ధాంతిక రాజకీయ పునాదులపైన పోరాటాలు నిర్మించడమే అమరులకు మనమిచ్చే నిజమైన నివాళి అన్నారు.సందర్భంగా బాబాపూర్,తర్లపాడు,జిల్లేడు కుంట,అడివి సారంగాపూర్,పాతతర్లపాడు,మందపల్లి,చామన్ పల్లి, రంగాపేట్,బీర్నంది గ్రామాలాలో ఎర్రజెండాలు ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మండల నాయకులు జక్కుల రాజన్న,కూర్మ రాజన్న,పుసం లక్ష్మణ్ ,ఆత్రం బీం రావు,అడవి సారంగాపూర్ ఉపసర్పంచ్ బీర్సావ్,గోరే బాయ్,మోహన్,మనోహర్, గంగారాం,



మస్కొ శంకర్,దేవరావు,అడగట్ల శంకర్,తదితరులు పాల్గొన్నారు.బావపూర్ కర్లపాడు జిలేడుకుంట అడవి సారంగాపూర్ పాత ఎల్లాపూర్ బీన్నంది,రంగపేట,చమనపల్లి మందపల్లి కొత్త తర్లపాడు సతనపల్లి తదితర గ్రామంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** సిఎం సహాయనిధి నుండి మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను గ్రాముపస్పంచ్ కుంట రమేష్ లబ్ధిదారులకు శుక్రవారం అందజేశారు. సరిత, జానకి, లక్ష్మి, స్ఫూర్తి లబ్ధిదారులకు అందజేశామన్నారు.గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేశ్వర్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు పల్లె శేఖర్, వార్డు సభ్యులు షఫీ, సంతోష్, భూమేష్, బాలరాజు, ఎల్లయ్య, నారాయణ, బాబురావు, గంగాధర్, నరేందర్, ఎర్రన్న, రాజన్న, సత్యం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయాలు మానుకోవాలి

**ప్రజాపక్షం/బాల్కొండ :** ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయాలు మానుకోవాలని మండల బీఆర్ఎస్ అధ్యక్షులు బద్దం ప్రవీన్‌రెడ్డి సూచించారు. ఆయన శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని కొన్ని గ్రామాల్లో ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తూ గ్రామాల్లో రాజకీయాలు నడుపుతున్నారని ఆరోపించారు. వారితో గ్రామాల్లో కక్షలు పెరిగి అభివృద్ధి పనులు జరగడం లేదన్నారు. రాజకీయాల్లో పాల్గొంటున్న ప్రభుత్వ ఉద్యోగులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని ప్రవీన్‌రెడ్డి తెలిపారు.

## సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షునిగా నల్ల రాజు

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షునిగా నల్ల రాజు ఏకగ్రీవ ఎన్నిక, ఉపాధ్యక్షునిగా బెల్దారి నవీన, ప్రధాన కార్యదర్శిగా జిన్నా జనార్ధన్, కార్యదర్శిగా తీట్ల శ్రీనివాస్ ఎన్నికయ్యారన్నారు.

## ఘనంగా అటల్ బిహారి వాజపేయి జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/ఎడపల్లి:** మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజపేయి జయంతి వేడుకలను ఎడపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో చత్రపతి శివాజీ విగ్రహం వద్ద వాజపేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. రాంచందర్ మాట్లాడుతూ.. భారతదేశానికి అత్యుత్తమమైన పాలనను అందించి, అభివృద్ధికి బాటలు వేసిన మహనీయుడు అటల్ బిహారి వాజపేయి అని కొనియాడారు. భూత్ అధ్యక్షులు కట్కామ్ సుధాకర్, రాకేష్, రాజు, శ్రీను, బాలు, సాయి గుప్తా, గణేష్, కళ్యాణ్, శంకర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిఓల పేరుతో కాంగ్రెస్ హైడ్రామా

## బీఆర్ఎస్ హయాంలో

### మంజూరు చేసిన పనులకు మళ్లీ జిఓ

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో పట్టణానికి చేసిందేమి లేదని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెండేళ్లలో ఒక రూపాయి పని కూడా చేయకుండా బీఆర్ఎస్ హయాంలో అప్పటికే మంజూరైన నిధులను తామే మంజూరు చేసినట్లు చెప్పుకోవటం సిగ్గు చేటని బీఆర్ఎస్ నాయకులు, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ గున్నాల భరత్ కౌన్సిలర్ నర్సయ్య విమర్శించారు. 2015 లో అధికారంలోకి బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి చొరవతో నూతనంగా ఏర్పడ్డ మున్సిపల్ అభివృద్ధి కోసం రూ.25 కోట్లు మంజూరు చేశామని గుర్తు చేశారు. పట్టణ అభివృద్ధికి మరికొన్ని నిధులు అవసరాన్ని గుర్తించిన



వేముల 8 ఆగస్టు 2023 న 10 కోట్లతో జిఓను విడుదల చేయించారన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదని హెచ్చరించారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు సతీష్‌గౌడ్, మల్లెల ప్రసాద్, మూత లింబాద్రి, రాజునాయక్, పతాని లింబాద్రి, లింబాద్రి, ఇక్రమ్, రతన్‌రాజ్, అశోక్, రామకృష్ణ, చరణ్, సాధు,

# ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం యువత ఉద్యమించాలి

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) నగర జనరల్ బాడీ సమావేశం ఎన్ఆర్ భవన్‌లో జరగగా ప్రధాన కార్యదర్శి నవీన్‌కుమార్ మాట్లాడారు. పాలకులు యువతను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకుండా పాలక పార్టీలకు బానిసలుగా మార్చే కుట్రలు చేస్తున్నారన్నారు. సిగరెట్లు, గంజాయి, మద్యం, మాదకద్రవ్యాలకు వనరులుగా మారుస్తున్నారని ఆరోపించారు. ఈసీ, మనీ కోసం యువత బెట్టింగ్‌లు వైపు ఆలోచించడం బాధాకరమన్నారు. వీటన్నింటికి వ్యతిరేకంగా భగత్‌సింగ్, అల్లూరిల స్ఫూర్తితో పోరాడాలన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం పాలకవర్గాలను ప్రశ్నించాలన్నారు. ప్రజల దైనందిన సమస్యలపై పోరాడాలన్నారు. అనంతరం నగర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నామన్నారు. ఎన్నికైన కార్య




వర్గంతో పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు సాయిబాబా ప్రతిజ్ఞ చేయించారు. పీవైఎల్ నగర కమిటీ అధ్యక్షులు విజయ్‌కుమార్, ప్రధాన కార్యదిర్శగా శాంతికుమార్, ఉపాధ్యక్షులు శ్రీధర్, విఠల్, సహాయ కార్యదర్శులుగా రాజు, రాము, కోశాధికారిగా లింగం,సభ్యులుగా రమేష్‌చారి, సాయికుమార్, గంగాధర్, నవీన్, కిరణ్, రవి ఎన్నికయ్యారు.

## ధర్మారంలో వివాహిత అదృశ్యం

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన ఒక వివాహిత అదృశ్యమైనట్లు పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితుడు, పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మారం గ్రామానికి చెందిన నీరడి సంతోష్ కుమార్ తన భార్య ఉమారాణి అలియాస్ శోభ(39), ఇద్దరు పిల్లలతో కలిసి గత రెండు నెలల నుంచి ఎడపల్లి గ్రామంలో నివసిస్తున్నారు. సంతోష్ కుమార్ జాన్కంపేట్‌లో పాయింట్ నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ నెల 24వ తేదిన సంతోష్ కుమార్ యధావిధిగా తన టీ పాయింట్‌కు వెళ్లారు. మధ్యాహ్నం సమయంలో తన భార్యకు ఫోన్ చేయగా, ఆమె ఫోన్ ఎత్తలేదు. సాయంత్రం ఇంటికి వచ్చి చూసే సరికి భార్య కనిపించకపోవడంతో ఆందోళన చెందిన ఆయన బంధువులు, స్నేహితుల వద్ద వాకబు చేశారు. ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వారణాసిలో తెలంగాణ కళా వైభవం

### పేరిణి సతీష్ బృందం అద్భుత ప్రదర్శన

**ప్రజాపక్షం/ఎడపల్లి:** కాశీ, మ్యూజిక అండ్ డాన్స్ ఉత్సవ్ 2025లో భాగంగా శ్రీ సాయి డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. సతీష్ బృందం పేరిణి నాట్యం శివయ్య సేవలో ప్రేక్షకులను మంత్రముగ్దులను చేసింది. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, కళా వైభవాన్ని ప్రతిబింబిస్తూ కళాకారులు ప్రదర్శించిన వీరనృత్యం పేరిణి భక్తజనాన్ని భక్తి పారవశ్యంలో ముంచెత్తింది. చారిత్రక ప్రాధాన్యత కలిగిన పేరిణి నాట్యాన్ని వారణాసిలో వేదికపై ప్రదర్శించడం పట్ల భక్తులు, కళాభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాశీ మ్యూజిక్ అండ్ డాన్స్ ఉత్సవ్ 2025లో భాగంగా నిర్వహించిన ఈ సాంస్కృతిక కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామం నుంచి వచ్చిన పేరిణి సతీష్ బృందం ప్రదర్శన తెలంగాణ కళకు దక్కిన గౌరవంగా నిలిచింది. శ్రీ సాయి నటరాజ ఆర్ట్స్ అకాడమీ, ఆర్టిస్ట్ అకాడమీ సభ్యులు మాట్లాడారు.

## అక్రమ ఇసుక రవాణాపై చర్యలు తీసుకోవాలి




**ప్రజాపక్షం/బోధన్:** బోధన్ మండలంలో మంజీరా పరివాహక ప్రాంతాల నుంచి అక్రమ ఇసుక రవాణా చేస్తూ అతివేగంగా వెళ్తున్న ఇసుక ట్రాక్టర్లు, ఆటోల వల్ల ప్రజల ప్రాణాలు పోతున్నాయని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఏసీపీ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు గోపి కిషన్ మాట్లాడారు. కల్దుర్కి, సిద్ధాపూర్ తదితర గ్రామాల నుంచి నంబర్ ప్లేట్ లేని ట్రాక్టర్లు, ఆటోలు లైసెన్స్ లేని డ్రైవర్లతో మైనర్లతో అక్రమంగా ఇసుక రవాణా చేయిస్తున్నారని మండిపడ్డారు. ఇసుక రవాణా అతివేగం కారణంగా వారం రోజుల్లోనే ఇద్దరు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ, రవాణా శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని విచారణ జరిపించాలని కోరారు. లేని పక్షంలో కలెక్టర్, సీపీ దృష్టికి తీసుకెళ్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొలిపాక బాలరాజు, మాసిని వినోద్, అరవింద్, పవన్ కుమార్ పాల్గొన్నారు.

## ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ



**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్, శెట్పల్లి, ధర్మోరా గ్రామాలలో శుక్రవారం మేకలు, గొర్రెలలో ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. తిమ్మాపూర్ గ్రామంలో నట్టల నివారణ మందుల పంపిణీ గ్రామ సర్పంచి పుప్పాల నరేష్, ఉప సర్పంచి తుపాకుల సదానంద గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జీవాల పెంపకందారులు సుమన్, రాజన్న, గంగాధర్, మల్లేశం, సాయన్న, పశువైద్య సిబ్బంది డాక్టర్ రాజ్యలక్ష్మి, ఆఫీసు సబార్డినేట్ మధుకర్, ప్రభాస్ లు పాల్గొన్నారు. శెట్పల్లి గ్రామంలో సర్పంచి విజయ్ కుమార్, ఉప సర్పంచి బడే సాయిరాం ప్రారంభించగా, జీవాల పెంపకందారులు ఫేరమ్ రమేష్, మేడమ్ సాగర్ పాల్గొన్నారు. ధర్మోరా గ్రామంలో సర్పంచి కర్నాల మానస, ఉప సర్పంచి మిట్టపల్లి దేవేందర్, ప్రారంభించగా, జీవాల పెంపకందారులు అప్క రాజేందర్, మల్లేష్, దుగ్గెన రాజన్న, లోసం సాయన్న, పశువైద్య సిబ్బంది, తాయిసీం (పశువైద్య సహాయకుడు) ప్రభాకర్ పాల్గొన్నారు.

## హిందువులపై దాడులకు నిరసనగా కాగడాల ర్యాలీ

**ప్రజాపక్షం/ఎడపల్లి:** బంగ్లాదేశ్‌లో దీపు చంద్రదాస్‌పై జరిగిన అమానుష దాడిని నిరసిస్తూ నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం కందకుర్తి గ్రామంలో హిందూ వాహిని ఆధ్వర్యంలో భారీ కాగడాల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన వీధుల గుండా హిందూ వాహిని కార్యకర్తలు, గ్రామస్తులు నిరసన తెలుపుతూ న్యాయం కావాలంటూ భారీ నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో హిందూ వాహిని నాయకులు మాట్లాడారు. బంగ్లాదేశ్‌లో దీపు చంద్రదాస్‌కు జరిగిన దుర్ఘటన అత్యంత దారుణమని, ఇది ప్రతి ఒక్కరి హృదయాన్ని కలిచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్యాయం ఎక్కడ జరిగినా అది మానవత్వానికే మచ్చ. బాధితులకు తక్షణమే న్యాయం జరగాలని వారు డిమాండ్ చేశారు. హిందూ వాహిని నాయకులు సుధాకర్, ధర్మరాజు, గంగాధర్, నందు, రవి తో పాటు పెద్దసంఖ్యలో కార్యకర్తలు పాల్గొని సంఘీభావం ప్రకటించారు.



# ఘనంగా క్రిస్మస్ వేడుకలు






**ప్రజాపక్షం/గోదావరిఖని :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఘన్‌శ్యామ్‌దాస్‌నగర్‌లోని యూనివర్సల్ ఐఐటి అండ్ నీట్ ఫౌండేషన్ ఉన్నత పాఠశాలలో క్రిస్మస్ సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శాంతాక్లాజ్ వేషధారణలో అందరిని ఆకట్టుకున్నారు. క్రిస్మస్ చెట్టును ప్రత్యేకంగా ఆలకరించారు. ఆట పాటలు, ఉపన్యాసాలు, నృత్య ప్రదర్శనలతో పండుగ విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఇస్మాయిల్, ప్రధానాచార్యులు సయ్యద్ అఫ్జల్‌లు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రాధాన్యత గురించి తెలిపారు. భారతీయులందరూ పూలదండలోని పూల మాదిరిగా ఐక్యంగా కలిసి మెలిసి ఆదర్శంగా ఉండాలని వారు కోరారు.

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని కవనెంట్ చర్చిలో గురువారం క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి, ఇతర 40 మంది వృద్ధులకు బట్టలను కవనెంట్ చర్చ్ పాస్టర్ భీమ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ భీమ్ రెడ్డి యూత్ సభ్యులు క్రైస్తవులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/గోదావరిఖని :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని పలు గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ సతిమణి మనాలి ఠాకూర్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. టిటిఎస్ అంతర్గాం, మర్రిపల్లి, ఎగ్లాస్‌పూర్, సోమనపల్లి, ఆకెనపల్లి గ్రామాల్లోని చర్చిల్లో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు, ఆరాధానలు చేపట్టారు. క్రిస్మస్ పండుగ ప్రాధాన్యత గురించి ప్రజలకు వివరించారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలకు మనాలి ఠాకూర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెండ్రు హన్మాన్‌రెడ్డి, నాయకులు పూదరి సత్తయ్య గౌడ్, గీట్ల శంకర్‌రెడ్డి, పెండ్యాల మహేష్, సింగం కిరణ్‌గౌడ్, ఒల్లెపు స్వామి, చింతల ప్రసన్న, టిటిఎస్ అంతర్గాం సర్పంచి ఎ.రవినాయక్‌తోపాటు ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/వీర్నపల్లి:** మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. గ్లోరియస్ గ్యాస్పల్ మినిస్ట్రిస్ చర్చిల్లో, హెవెన్లీ గ్లోరియస్ మినిస్ట్రీస్ కచంర్ల లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అధిక సంఖ్యలో హాజరైన క్రైస్తవులు చర్చిల్లో యేసు క్రీస్తు ప్రభువును కొలుస్తూ ఆలపించిన దైవభక్తి గీతాలు, కీర్తనలు అలరించాయి. ఈ సందర్భంగా పాస్టర్లు యం యేసుదాసు, సంసోను, నతానియేలు ఏసుక్రీస్తు చూపిన ప్రేమ, కరుణ, దయ వంటి మార్గాలను, యేసు జన్మదిన విశిష్టతను గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వీర్నపల్లి గ్రామ సర్పంచ్ మల్లారపు జోత్స్న అరుణ్ కుమార్, రమావత్ శ్రీకాంత్, ఎస్ఐ వేముల లక్ష్మ ణ్, మాజీ ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షులు బోయిని రవి, నాయకులు, క్రైస్తవ సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## ఎడపల్లి మండలంలో క్రిస్మస్ వేడుకలు

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండల కేంద్రంతో పాటు ఏఆర్పీ క్యాంప్, జాన్కంపేట్, పోచారం, ఎమ్మెస్సీ ఫారం, వడ్డేపల్లి, అంబం గ్రామాలలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మండల కేంద్రంలోని బేతానియా ఫెలోషిప్ చర్చితో పాటు ఆయా గ్రామాల్లోని చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అదేవిధంగా పోచారం గ్రామంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో గ్రామ సర్పంచి నీరడి జ్యోతి రవి కుమార్ దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం సర్పంచి క్రైస్తవులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. లోకరక్షకుడైన యేసు క్రీస్తు జన్మదినం శాంతికి, ప్రేమకు నిదర్శనమని పేర్కొన్నారు. భక్తులు ఏసు క్రీస్తును స్తుతిస్తూ భజనలు చేశారు. దీంతో పలువురు నూతన సర్పంచులు, ప్రజాప్రతినిధులు ఆయా గ్రామాల్లోని చర్చ్‌లకు వెళ్లి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## జాన్కంపేట్ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యేకు వినతి

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామ సర్వతోముఖాభివృద్ధికి సహకరించాలని గ్రామ సర్పంచి సుంచనకోట అనురాధ కిషన్ గౌడ్ ప్రభుత్వ ముఖ్య సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని కోరారు. శుక్రవారం ఎమ్మెల్యే నివాసంలో సర్పంచ్, గ్రామస్తులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న వివిధ సమస్యలను సర్పంచి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం సర్పంచి మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు నాపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయనని, అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని, ఎమ్మెల్యే ఆశీస్సులు, సహకారంతో జాన్కంపేట్‌ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విజయ్ గౌడ్, జహీరోద్దీన్, ఆశ్వక్, కిషోర్‌తో పాటు జాన్కంపేట్ గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లాల్ సలాం భారత దేశ గడ్డపై సిపిఐకి వందేళ్లు పూర్తి

### 18 జనవరి 2026 ఖమ్మంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ

**ప్రజాపక్షం/సంగారెడి:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా పార్టీ 101 ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి మహబూబ్ ఖాన్ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా కార్యాలయం పై సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ వి.ప్రకాష్‌రావు అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎంఎ రహెమాన్ అధ్యక్షత వహించారు. సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు అనురాధ ఆధ్వర్యంలో సిపిఐ సంగారెడ్డి పట్టణ కార్యాలయం మార్క్స్ నగర్ లో సిపిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్ బస్తీ పెద్దలు అక్తర్ బి.భూమయ్య, శోభ గౌడ్ లా చేతుల మీదుగా అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఎండి మహబూబ్ ఖాన్ అధ్యక్షత వహించారు. జహీరాబాద్ సిపిఐకార్యాలయంలో జిల్లా కార్యదర్శి, జలాలోద్దీన్, నారాయణ ఖేడ్ సిపిఐ కార్యాలయంలో జిల్లా సహాయ కార్యదర్శి ఆనంద్‌లు అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. . ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి. ప్రకాశ్‌రావు మాట్లాడుతూ ఈ రోజు మనందరికి అత్యంత గర్వకారణమైన చారిత్రాత్మికమైన రోజు 1925 లో స్థాపించబడిన బారత కమ్యూనిస్టు పార్టీ (సీపిఐ) ప్రజల కోసం సాగించిన వందేళ్ల పోరాట గాథను ఘనంగా జరుపుకుంటున్నామన్నారు.



బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సాగిన స్వతంత్ర్య పోరాటంలో సిపిఐ కీలక పాత్ర ఫోషించింది. అనేక మంది కమ్యూనిస్టు నేతల కార్యకర్తలు జైళ్లు పాలయ్యారు. హింసను భరించారు. ప్రజల విముక్తి కోసం తమ ప్రాణాలను సైతం ఆర్పించారు. సినిఐ ఎల్లప్పుడు కార్మికుల హక్కుల కోసం, రైతుల భూమి, నీరు ,ఉపాధి, కోసం , కనీస వేతనాలు ఉద్యోగ భద్రత కోసం ,సామాజిక న్యాయం లౌకికత్వం ,జాతీయ ఐక్యత కోసం అదమరిచిని పోరాటం చేసిందిన తెలిపారు. కుల, వివక్ష, మత విబేదాలు, ఆర్థిక సమానతలకు వ్యతిరేకంగా సీపీఊ నిరంతర తన గొంతెత్తిందన్నారు. ప్రతి పౌరుడు గౌరవంగా జీవించాలని లక్ష్యంతో ఈ పార్టీ పని చేస్తోందని తెలిపారు.ఈ రోజు కూడా సిపిఐ .ఈ చారిత్రాత్మక సందర్భంలో మనమందరం ప్రతిజ్ఞ చేద్దాం, సిపీఐ మరింత బలోపేతరం చేయాలన్నారు. కార్మికులు రైతులు , మహిళలు, యువత పక్షాన నిలవాలని ,రాజ్యాంగానిన ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. సమానత్వం ,న్యాయం, సామ్మవాద సమాజం కోసం పోరాడాలని కోరారు. సిపిఐ చిరంజీవి కావాలి కార్మిక వర్గ ఐక్యతకు జై . లాల్ సలాం. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం తాజుద్దీన్ ,షఫి, సహాయ కార్యదర్శి ఎంఎ రెహమాన్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎమ్డీ మహబూబ్ ఖాన్ జిల్లా కౌన్సిల్ సభ్యులు బి. అనురాద, ఎం ఏ ఖాజీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి పట్టణ సమితి సభ్యులు శంకర్, రవి, గౌస్, పీరోజ్, నాయకులు లక్ష్మ ణ్ ,భూమయ్య, ఆక్తర్ బీ రజీయా, యాదమ్మ, జరీనా తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**బెజ్జంకి:** సిపిఐ శత జయంతి ఉత్సవాలను మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద పార్టీ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోతిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం వారు మట్లాడుతూ వంద సంవత్సరాల ఉద్యమ చరిత్ర కలిగిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పందుగ పర్శరాములు,కల్లురి బాలమల్లు,నిశాని శివకృష్ణ,కుంట లక్ష్మ ణ్,దొంతరవేణి మహేష్,గంగుల బాలయ్య,కొమురయ్య,సమ్మయ్య,రాములు,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో ఎగ్జిబిషన్ ప్రారంభం



**ప్రజాపక్షం/గోదావరిఖని :** గోదావరిఖని పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్, ఆయన సతిమణి మనాలి ఠాకూర్‌లు ప్రారంభించారు. నిత్యం యాంత్రిక, శ్రామీక జీవనాన్ని కొనసాగిస్తున్న రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రజలకు ఈ వింటర్ ఉత్సవ్ మేళా కనువిందు చేయనున్నదని ఎమ్మెల్యే తెలిపారు. కుటుంబసభ్యులతో కలిసి ఎగ్జిబిషన్ సందర్శించడం ద్వారా వారిలో మానసిక సంతోషం కలుగుతుందన్నారు. 60 రోజులపాటు ఈ ఎగ్గిబిషన్‌ను నిర్వహించనున్నారు. పలు దుకాణాలను నెలకొల్పడంతోపాటు వినోదాత్మక సందడి కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిబిషన్ నిర్వాహకులు ఎండి.అస్లాం, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్‌కు సన్మానం

**ప్రజాపక్షం/హత్నూర:** హత్నూరా మండలంలోని ముచ్చర్ల గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బేగరి యాదగిరి గురువారం నాడు తెలంగాణ ప్రజా హక్కుల పరిరక్షణ సమితిఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ప్రేమ తో ఊరిలో ఉన్న ప్రతి ఒక్కరు ముచ్చర్ల గ్రామంలో ఉన్నటువంటి యువకులు గ్రామ పెద్దలు ,మహిళలు అందరూ కలపి కట్టుగా ప్రతి ఒక్కరు. వారికి ఓటు వేసి గెలిపించుకున్న గ్రామస్థులకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ముచ్చర్ల గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ శ్రీకాంత్ యువకులు నర్సింలు రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనంలో మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన మండల నూతన సర్పంచ్ ల ఆత్మీయ సమ్మేళనానికి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు ముఖ్య అతిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పడి అత్యధిక గ్రామాల్లో సర్పంచ్ లను గెలిపించారు. బీఆర్ఎస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి మీద ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. అది మంచి పద్ధతి కాదన్నారు. మాకు కూడా మాట్లాడటం వచ్చని కానీ మా ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టి సహనం పాటిస్తున్నామన్నారు. నిజాంపేట మండలంలో బీఆర్ఎస్ దుకాణం బంద్ అయ్యిందన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులలో సర్పంచ్ లుగా గెలిచిన వారు, ఓడిన వారు ఇచ్చిన హామీలను అమలు చేసే భాద్యత నాది, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు లదని హామీ ఇచ్చారు. ఎమ్మార్వో, ఎంపిడిఓ, పోలీస్ స్టేషన్, ప్రభుత్వ జూనియర్ కాలేజి లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎంపీటీసీ, జడ్పీటీసి ఎన్నికల్లో మెజారిటీ చూపించాలని కార్యకర్తలకు సూచించారు. చల్మేడలో వచ్చే నెలలో జాతర ఉన్నందున చల్మేడ రోడ్డు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కిషన్ రావు కు సూచించారు. మండలంలోని నందగోకుల్ సర్పంచ్ పాతురి భానుప్రకాశ్ రెడ్డి, తిప్పనగుల్ల గ్రామ సర్పంచ్ మంగిలిపల్లి మంజుల, షౌకత్ పల్లి సర్పంచ్ సునీత లకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించా రు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ నాయకులు మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువకులకు సన్మానం

**ప్రజా పక్షం /ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన పెంతల నరేష్ , ఇట్టేటి ప్రశాంత్ రెడ్డి, దిలారి విక్రమ్, ఇటీవల వెలువడిన గ్రూప్ 2 గ్రూప్ 3 ఫలితాల్లో ఉద్యోగాలు సాధించారు. ఈ సందర్భంగా వీరిని శుక్రవారం గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ బద్దం గోపి, ఉప సర్పంచ్ నాంపల్లి రమేష్, గ్రామానికి చెందిన నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ యువకులు వీరిని ఆదర్శంగా తీసుకొని గోలు పెట్టి చదివి ఉద్యోగాలు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని గ్రామ యువతకు సూచించారు. సన్మానించిన వారిలో నేమూరీ సత్యనారాయణ, ఇట్టేడి రామ్ రెడ్డి, భీమ్ రెడ్డి, ఏలేటి చిన్నారెడ్డి, జేడి, సుమన్, వార్డు మెంబర్ రాకేష్, ఎలిసే చిన్న రాజు, జింక శ్రీనివాస్, డీలర్ మోహన్, మార బుచ్చన్న, సమ్మెట అంజయ్య, రాజశేఖర్, విపుల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.